


19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 29 నవంబర్ 2025 పేజీలు 11


### కీలక కేసుల పర్యవేక్షణకు..

# సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటు

### నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: కీలక కేసుల పర్యవేక్షణకు సెంట్రల ఇన్వేస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్ పేర్కొన్నారు. నేరస్తులను కేవలం అరెస్టు చేయడమేగాకుండా వారికి న్యాయస్థానాల్లో కఠిన శిక్షలు పడేవిధంగా చూడటమే పోలీసుల అంతిమ లక్ష్యమని ఆయన స్పష్టంచేశారు. శుక్రవారం బంజారహిల్స్‌లోని టిజిఐసిసిసి ఆడిటోరియంలో అక్టోబరు నెలకు సంబంధించిన నేర సమీక్షా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కేసుల నమోదు,ధర్యాప్తు తీరుతెన్నులను అధికారులను అడిగితెలుసుకున్నారు. రోజు రోజుకు పెరగుతున్న కేసులు,అక్విటల్ అయిన పాత కేసుల గురించి ఆరా తీశారు. అనంతరం అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కువచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి,ఎఫ్.ఐ.ఆర్.నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఫిర్యాదులను పక్కనబెట్టినా,ఉపేక్షించేదిలేదని,విధి నిర్వహణలో అలసత్వం వహించే అధికారులపై సస్పెన్షన్ వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షిస్తూ వాటిపై ప్రత్యేక దృష్టిని సారించి,అవి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళలపట్ల మర్యాదగా ప్రవర్తించాలని,కేసుల ధర్యాప్తులో

మిగతా 2లో

### కేబీఆర్ పార్క్ వద్ద ఇక 'స్మార్ట్' పార్కింగ్..

# నేటి నుంచే షురూ!

- నగరంలోనే తొలిసారి ప్రభుత్వ స్థలంలో ఏర్పాటైన మొదటి ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్
- శనివారం నుండి అందుబాటులోకి రానున్న అధునాతన పార్కింగ్ వ్యవస్థ
- యాప్ ద్వారా బుకింగ్, ఈవీ ఛార్జింగ్, సెన్సార్ల భద్రత.




హైదరాబాద్ మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి): జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ సందర్శకులకు, వాకర్లకు శుభవార్త. ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న పార్కింగ్ కష్టాలకు జీహెచ్‌ఎంసీ శాశ్వత పరిష్కారం చూపింది. నగరంలోనే మొట్టమొదటిసారిగా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన 'ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్' వ్యవస్థ రేపటి (నవంబర్ 29) నుంచి ప్రజలకు అందుబాటులోకి రానుంది.నిత్యం రద్దీగా ఉండే కేబీఆర్ పార్క్ వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో పార్కింగ్ దొరక్క వాకర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీనికి చెక్ పెడుతూ, తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు నిలిపేలా 'మల్టీ లెవల్ స్మార్ట్ కార్ పార్కింగ్'ను జీహెచ్‌ఎంసీ అందుబాటులోకి తెచ్చింది.సాంకేతిక వివరాలు – సామర్థ్యం: నవ నిర్మాణ్ అసోసియేట్స్ ఆధ్వర్యంలో పీపీపీ పద్ధతిలో దీనిని నిర్మించారు. కేవలం 405 చదరపు మీటర్ల విస్తీర్ణంలోనే అధునాతన 'వర్టికల్ రోటరీ సిస్టమ్'

మిగతా 2లో

# దుర్గం చెరువులో 1.5 లక్షల చేప పిల్లల విడుదల



### ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గం చెరువులో మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో, ప్రభుత్వం తరపున 100 శాతం సబ్సిడీ పై ఉచితంగా పంపిణీ చేసిన 1,50,000 ఒక లక్ష యాభై వేల చేప పిల్లలను టి ఎస్ ఎఫ్ సి ఓ ఎఫ్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ,మత్స్య శాఖ రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ ఖదీర్ డిప్యూటీ డైరెక్టర్ పూర్ణిమ గారు, శేరిలింగంపల్లి డీసీ ప్రశాంతి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ చేప పిల్లలను చెరువులోకి వదిలారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ . నీలి విప్లవం సాధనలో భాగంగా నీలి తెలంగాణ సాధనకై ముందుకు అడుగులు వేయడానికి ఎంతగానో దోహదపడుతుంది అని దానిలో భాగంగా ఉచిత చేపలు పంపిణీ

మిగతా 2లో

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్ నగర్,మేజర్ న్యూస్:మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ నియోజకవర్గంలో పర్యటించారు.శుక్రవారం నిర్వహించిన పర్యటనలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే లక్ష్యంతోనే తాను పర్యటిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా కోవల్ స్కూల్ గ్రౌండ్ వద్ద 22 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు.అనంతరం సుభాష్ నగర్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా రోడ్డు దెబ్బతిని ఇబ్బందులు పడుతున్నామని స్థానిక మహిళలు తెలపగా,రోడ్డు నిర్మాణం కోసం గతంలోనే 18 లక్షల రూపాయలు మంజూరు చేయించామని,వారం రోజుల్లోగా పనులు పూర్తి చేయించాలని సంబంధిత

మిగతా 2లో

# మియాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల భవనం నిర్మాణం తక్షణం పూర్తి చేయాలి

## సిపిఐ (యు) డిమాండ్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల భవన నిర్మాణానికి 2023 సంవత్సరంలో మంజూరైన రూ.1 కోటి 51 లక్షల నిధులతో ప్రారంభించిన పనులు ఇప్పటికీ అసంపూర్ణంగా ఉన్నాయని సిపిఐ (యు) మియాపూర్ డివిజన్ నాయకత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దాదాపు 900 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో గదుల కొరత కారణంగా ఒక్కో తరగతిలో 70 మంది విద్యార్థులను కూర్చోబెట్టే పరిస్థితి ఏర్పడటం అత్యంత విచారకరమని పేర్కొంది.తాజాగా నిర్వహించిన జిహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశంలో ప్రతి కార్పొరేషన్‌కు రూ.3 కోట్లు మంజూరు చేస్తామనే మేయర్ ప్రకటన నేపథ్యంలో, ఆ నిధుల్లోంచి కనీసం రూ.30 లక్షలను అసంపూర్ణంగా ఉన్న పాఠశాల భవనం నిర్మాణ పనుల పూర్తి కోసం తక్షణం కేటాయించాలని సిపిఐ (యు) డిమాండ్ చేసింది.అదేవిధంగా, పాఠశాల ప్రాంగణంలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న మీసేవ సెంటర్‌ను వెంటనే తొలగించాలి అని డిమాండ్ చేశారు. మంజూరైన రూ.1.51 కోట్ల నిధులు ఎక్కడ వినియోగించబడ్డాయి? భవనం ఎందుకు పూర్తి కాలేదు? అనే




విషయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు.మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా అభివృద్ధి చేసి, బడుగు%-%బలహీన వర్గాల పిల్లలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని సిపిఐ (యు) నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో %జ్రూ×%(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి, సభ్యులు ఎం.డి. సుల్తానా బేగం, జి. శివాని, ఎం.డి. రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువులో 1.5 లక్షల చేప పిల్లల విడుదల

**మొదటి పేజీ తరువాయి :**చేసి మత్స్య కారులను ఆదుకుంటుందని ,మత్స్య కారుల జీవితాల్లో వెలుగును నింపుతున్నారు,రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో సొసైటీలో ఉన్న మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు . అదేవిదంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోని సామాజిక బాధ్యత చెరువులను పరిరక్షించాలని ,చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ,నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తామని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 64 చెరువులను సుందరికరణ చేయడం జరుగుతుందని , దశల వారీగా అన్ని చెరువులలో చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుంది అని, మత్స్యకారులు జీవితాలలో వెలుగులు నింపుతామని ,మీకు అన్ని విధాలుగా అండగా



ఉంటామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో , గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాయదుర్గం ఫిషర్ మెన్ కో అపరేటివ్ ప్రెసిడెంట్ సురేందర్ కుమార్ , సభ్యులు శ్రీశైలం,నరేందర్,అశోక్, సురేష్ , వీర స్వామి,విరస్వామి,భిక్షపతి, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేబీఆర్ పార్క్ వద్ద ఇక 'స్మార్ట్' పార్కింగ్.. నేటి నుంచే షురూ!

**మొదటి పేజీ తరువాయి :** టెక్నాలజీతో దీనిని తీర్చిదిద్దారు.లి సామర్థ్యం: 72 కార్లు నిలిపే వెసులుబాటు ఉంది. ఇందులో 20 శాతం స్థలాన్ని ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేకంగా కేటాయించారు. సమయం: ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పార్కింగ్ సేవలు అందుబాటులో ఉంటాయి. స్మార్ట్ బుకింగ్: మొబైల్ యాప్ ద్వారా ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకోవచ్చు. నావిగేషన్ సదుపాయం కూడా ఉంటుంది. భద్రత: ఆటోమేటిక్ టికెటింగ్, ఆర్ఎఫ్ఐడి స్కానింగ్, సీసీటీవీ కెమెరాలు, సెన్సార్లతో కూడిన లాకింగ్ సిస్టమ్ దీని ప్రత్యేకత. గ్రీన్ మొబిలిటీ: ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఛార్జింగ్ పాయింట్లు కూడా ఏర్పాటు చేశారు.ఇటీవలే ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్టును శనివారం జీహెచ్ఎంసీ అధికారికంగా ప్రారంభించనుంది. దీంతో రోడ్డు పక్కన పార్కింగ్ సమస్య తీరి, పాదచారులకు మరియు ట్రాఫిక్‌కు సాఫీగా దారి దొరకనుంది.

# కోకాపేట 'గోల్డ్' మైన్.. ఎకరం రూ. 151 కోట్లు!

- నియోపోలిస్ ఈ-వేలంలో బద్దలైన రికార్డులు.. దేశం చూపు హైదరాబాద్ వైపు
- ఒక్క రోజే రూ. 1,352 కోట్లు.. హెచ్ఎండీఏ ఖజానాకు కాసుల గలగల
- రూ. 147 కోట్లతో గట్టి పోటీ ఇచ్చిన 'గోద్రేజ్'.. రూ. 151 కోట్లతో స్థానిక దిగ్గజాల సంచలనం
- హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): భాగ్యనగర రియల్ ఎస్టేట్ కిరీటంలో మరో కలికితురాయి చేరింది. దేశం యావత్తు నివ్వెరపోయేలా కోకాపేట నియోపోలిస్ భూములు ధరల వర్షం కురిపించాయి. నిన్న మొన్నటి వరకు ఉన్న రికార్డులను చెరిపేస్తూ, గురువారం జరిగిన రెండో విడత ఈ-వేలంలో భూముల ధరలు ఆకాశాన్ని తాకాయి. ఎకరం ధర ఏకంగా రూ. 151 కోట్లు పలికిందంటే ఇక్కడ డిమాండ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. నియోపోలిస్ లేఅవుట్‌లోని ప్లాట్ నం. 15, 16 కోసం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వేలం పాట.. సాయంత్రం 6:30 గంటల వరకు నువ్వా-నేనా అన్నట్లు సాగింది. జాతీయ స్థాయి కార్పొరేట్ సంస్థలు, స్థానిక రియల్టీ దిగ్గజాలు పోటీపడటంతో హెచ్ఎండీఏ సర్వర్లు వేడెక్కాయి. **సరికొత్త రికార్డుల వివరాలివే:** శుక్రవారం జరిగిన వేలంలో రెండు ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. లి రికార్డు బ్రేక్ (ప్లాట్-15): 4.03 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ప్లాట్ కోసం రికార్డు స్థాయి పోటీ నెలకొంది. చివరికి ఎకరాకు రూ. 151.25 కోట్లు చెల్లించేందుకు లక్ష్మీ నారాయణ గుమ్మడి, కార్తీశ్ రెడ్డి మద్దుల, శరత్ వెంట్రప్రగడ, శ్యామ్ సుందర్ రెడ్డి వంగాల నేతృత్వంలోని కన్సార్టియం ముందుకొచ్చింది. హైదరాబాద్ చరిత్రలోనే ఇది ఆల్ టైమ్ రికార్డుగా నిలిచింది. లి కార్పొరేట్ ఎంట్రీ (ప్లాట్-16): 5.03 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ప్లాట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ గోద్రేజ్ ప్రాపర్టీస్ చేజిక్కించుకుంది. దీనికోసం ఎకరాకు రూ. 147.75 కోట్లు వెచ్చించింది. కేవలం ఈ రెండు ప్లాట్ల అమ్మకం ద్వారానే ప్రభుత్వానికి రూ. 1,352 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. మొదటి విడతతో కలుపుకుంటే, ఇప్పటివరకు నియోపోలిస్ వేలం ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ. 2,708 కోట్లకు చేరింది. ప్రస్తుతం ఇక్కడ సగటు ఎకరం ధర రూ. 142.83 కోట్లుగా నమోదు కావడం విశేషం. **డిసెంబర్ 3న తదుపరి అంకం:** వరుసగా రెండు సార్లు రికార్డు స్థాయి ధరలు నమోదు కావడంతో, డిసెంబర్ 3న జరగబోయే తదుపరి విడత వేలంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే డిసెంబర్ 5న 'గోల్డెన్ మైల్' ప్రాజెక్టులోనూ వేలం జరగనుంది. ఈ ఊపు చూస్తుంటే రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు బద్దలవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# వెల్తీ.ఇన్‌కు రూ.130 కోట్లు సిరీస్-బీ ఫండింగ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు, వెల్త్ మేనేజ్మెంట్ నిపుణుల కోసం భారత్‌లోని ప్రముఖ టెక్ ప్లాట్‌ఫామ్ వెల్తీ.ఇన్, బెర్టెల్స్‌మన్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్స్ నేతృత్వంలో సిరీస్ బీ రౌండ్‌లో రూ.130 కోట్లను సేకరించింది. ఈ రౌండ్‌లో ప్రస్తుత పెట్టుబడిదారులు ఆల్ఫావేవ్ గ్లోబల్, కొత్త పెట్టుబడిదారులు షెపర్డ్స్ హిల్, ప్రముఖ టెక్ వ్యవస్థాపకుల బృందం కూడా పాల్గొన్నారు. ఐఐటీ-ఐఐఎం పూర్వ విద్యార్థులు ఆదిత్య అగర్వాల్, ప్రశాంత్ గుప్తా స్థాపించిన వెల్తీ ప్లాట్‌ఫామ్ నెలవారీ లావాదేవీలలో రూ.300 కోట్లకు పైగా ప్రాసెస్ చేస్తుంది. వెయ్యికి పైగా పట్టణాలలో లక్షకు పైగా క్లయింట్‌లకు సేవలందిస్తుంది. ఆరు వేలకు పైగా మ్యూచువల్ ఫండ్ పంపిణీదారుల నెట్‌వర్క్‌తో పని చేస్తుంది. ఇది భారతదేశంలో రెండో అతిపెద్ద పంపిణీదారుల నియామక సంస్థగా కూడా అవతరించింది. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లను, అధునాతన కృత్రిమ మేధ ఆధారిత సాధనాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలతో శక్తివంతం చేయాలనే వెల్తీ లక్ష్యాన్ని ఈ కొత్త మూలధనం వేగవంతం చేస్తుంది. ఇది భారతీయ పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆర్థిక సంపదను ఎలా ఆదా చేస్తారు, పెట్టుబడి పెడతారు, నిర్మించుకుంటారో మారుస్తుంది. ఈ సందర్భంగా వెల్తీ సహ వ్యవస్థాపకుడు ప్రశాంత్ గుప్తా మాట్లాడుతూ రిలేషన్‌షిప్ మేనేజర్లు, మాజీ బ్యాంకర్లు, ఫైనాన్స్ నిపుణులు స్వతంత్ర పద్ధతులను నిర్మించడానికి సంప్రదాయ పాత్రలను వదిలివేస్తున్నట్లు చూస్తున్నామన్నారు. ఈ నిపుణులు నిజమైన సంపద వ్యవస్థాపకులుగా మారుతున్నారన్నారు. భారతీయ కుటుంబాలలో 15 శాతం కంటే తక్కువ మందికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా భారతీయ ఈక్విటీ మార్కెట్‌తో పరిచయం ఉందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారే మార్గంలో పయనిస్తున్నందున ఈ సంఖ్య 60 శాతానికి దగ్గరగా వెళ్లి అభివృద్ధి చెందిన మార్కెట్‌లతో సమానమవుతుందని విశ్వసిస్తున్నామన్నారు.

## కీలక కేసుల పర్యవేక్షణకు.. సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి :**ఏలాంటి లోపాలకు తావులేకుండా,ప్రతి కేసుకు ఒక స్పష్టమైన ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరంలో డ్రగ్స్,రోడ్డు ప్రమాదాలుఆన్‌లైన్ గేమింగ్,బెట్టింగ్ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. సైబర్ క్రైమ్,మహిళా భద్రత,స్ట్రీట్ క్రైమ్,ఆహార కల్తీ కేసులపై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలన్నారు. రౌడీషీటర్లు,పాత నేరస్తులపై నిఘా పెంచాలని,తమ పరిధిలో ఏలాంటి నేరాలు జరగకుండా చూడవల్సిన బాధ్యత ఎస్.హెచ్.ఓ.లదేఅని ఆయన స్పష్టం చేశారు. తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిపై పి.డి.యాక్టు పెట్టాలన్నారు. సాంకేతిక ఆధారాలను పక్కాగా సేకరించి ధర్యాప్తును పూర్తి చేయాలని,తద్వారా శిక్షల శాతం పెంచేలా ప్రణాళికలు ఉండాలన్నారు. కఠిన శిక్షలు పడినప్పుడే నేరస్తుల్లో భయం ఏర్పడుతుందని,రోజు రోజుకు సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తూ,వాటిని అదుపుచేసే విధంగా సాంకేతికతను పెంపొందించుకోవాలని నిపుణుల సహాయంతో కేసులను ధర్యాప్తు చేయాలని ఆయన సూచించారు. పోలీసు అధికారులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు తప్పని సరిగ్గా వెపన్ తమ వెంట ఉంచుకోవాలని,దీనికోసం ప్రతి 15 రోజులకోసారి వెపన్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ప్రతి అధికారి తమ పరిధిపై పూర్తిస్థాయిలో పట్టు సాధించాలని,ఎస్.హెచ్.ఓ.లు కిందిస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈనెల వారి నేర సమీక్ష సమావేశంలో అదనపు సి.పి. శ్రీనివాసులుతోపాటు వివిధ విభాగాలు,జోన్ల డి.సి.పి.లు కె. ఆపూర్వరావు, శ్వేత,రక్షిత కృష్ణమూర్తి, ఎస్.రాశ్మి పెరుమల్,కె.శిల్పవళి, సి. రూపేష్,కె. కిరణ్ ప్రభాకర్,బి. బాలస్వామి,జి. చంద్రమోహన్,సి.హెచ్.శ్రీనివాస్,వి. అరవింద్‌బాబు,పి.లావణ్య నాయక్ జాదవ్ తోపాటు అన్ని జోన్ల అదనపు డి.సి.పి.లు, ఏ.సి.పి.లు,ఎస్.హెచ్.ఓ.లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :**

అధికారులను ఆదేశించారు.త్రాగునీటి సరఫరా సమస్యను ప్రస్తావించగా,రోడ్డు నిర్మాణ పనులకు ముందే పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు.అలాగే,శిథిలావస్థకు చేరిన ఐరన్ విద్యుత్ స్తంభాలను తొలగించి,వెంటనే నూతన స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పేద,మధ్య తరగతి ప్రజల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై, శంకుస్థాపన చేసినా నేటికీ ప్రారంభం కాని 3 కోట్ల రూపాయల మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనుల జాప్యానికి గల కారణాలను తనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ,జీహెచ్ఎంసీ డిసి శ్రీనివాస్,వాటర్ వర్క్స్ జిఎం ప్రభాకర్ సహా పలువురు అధికారులు,బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ల తగ్గుదలపై ఆందోళన వ్యక్తం
## ఎన్నికల నిలుపుదలతో సమీక్ష అవసరం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతి బాపులే 135వ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన స్మృతికి గౌరవంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు పాల్గొన్నారు. అలాగే అసిస్టెంట్ సెక్రటరి కె.మనోహర్ రావు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, సెక్షన్ ఆఫీసర్ సతీష్ కుమార్‌తో పాటు కమిషన్ కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు. తదుపరి స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించిన రిజర్వేషన్ల అంశంపై కమిషన్ సమావేశమై సమీక్ష నిర్వహించింది. 2019 సంవత్సరంలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు 22.78 శాతం రిజర్వేషన్లు లభించగా, ప్రస్తుతం అవి 21.39 శాతానికి తగ్గినట్లు కమిషన్ గుర్తించింది. మొత్తం మీద 1.39 శాతం తగ్గుదల చోటు చేసుకున్నదని వివరించింది. ఇటీవల నిర్వహించిన ఇంటింటి సర్వేలో బీసీల జనాభా శాతం 56.33గా తేలినప్పటికీ, రిజర్వేషన్ల శాతం తగ్గడం పట్ల కమిషన్ ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రిజర్వేషన్లను నిర్ధారించే ప్రక్రియలో జరిగిన పొరపాట్ల కారణంగానే బీసీలకు గతంతో పోలిస్తే తక్కువ రిజర్వేషన్లు లభించాయని పేర్కొంది. ఈ తప్పులను సరిదిద్దకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని కమిషన్ హెచ్చరించింది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను తాత్కాలికంగా నిలిపివేసి, ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి, రిజర్వేషన్లలో జరిగిన లోపాలను సవరించిన అనంతరం ఎన్నికలకు వెళ్లాలని బీసీ కమిషన్ సూచించింది. ఈ సమావేశంలో బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్‌తో పాటు సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల చైతన్యదీప్తి జ్యోతిరావు పూలే: మేకల రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అణగారిన వర్గాల చైతన్యదీప్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మేకల రాముయాదవ్ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పుర స్కరించుకొని గౌతంనగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేకల రాముయాదవ్ మాట్లాడుతూ ఆనాడు దేశం లో తీవ్రంగా నెలకొన్న సామాజిక అసమానత లను రూపుమాపేందుకు అహర్నిశలు శ్రమిం చిన మహెూన్నతుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అణగారిన, అట్ట డుగు వర్గాల వారికి అండగా నిలిచి, సమా జంలో పేదరిక నిర్మూలనకు తనకు తోచిన సహాయాన్ని అందజేసిన నిజమైన ప్రజానా యకుడు జ్యోతిరావు పూలే అని, ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బైరు అనిల్, భిక్షపతి, నర్సింగ్ రావు, కృష్ణ గౌడ్, మర్రి శ్రీను, కావలి శ్రీనివాస్, మల్లేష్, హబీబ్, షేక్, వాసుదేవరావు, సిద్ధులు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# 2028 నాటికి రూ.1.5 లక్షల కోట్ల లక్ష్యంతో తెలంగాణలో పీరమల్ ఫైనాన్స్ విస్తరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్: పీరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ 2028 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.1.5 లక్షల కోట్ల మొత్తం ఆస్తుల నిర్వహణ లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో విస్తరణను వేగవంతం చేస్తూ, గృహ రుణాలు మరియు ఎంఎస్ఎంఈ రుణాల్లో రాష్ట్రాన్ని కీలక మార్కెట్‌గా అభివృద్ధి చేస్తోందిబీ తెలంగాణ వ్యాప్తంగా కీలక నగరాలలో 29 బ్రాంచ్‌లతో 51,500 మందికి పైగా కస్టమర్లకు సేవలందిస్తున్న సంస్థ, ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వ్యాపార రంగంలో పెరుగుతున్న రుణాల డిమాండ్‌ను అవకాశంగా మలుచుకుంటూ, డిజిటల్ సదుపాయాలు మరియు ప్రత్యక్ష సేవల సమ్మేళనమైన హైటెక్ హైటచ్ విధానాన్ని అమలు చేస్తోందిబీ ఇప్పటికే రూ.75,000 కోట్లను దాటిన రిటైల్ ఆస్తుల నిర్వహణ విలువను 2026 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.1 లక్ష కోట్లకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో పనిచేస్తుండగా, పండుగ కాలంలో రిటైల్ రుణ పంపిణీలు 45 శాతం పెరగడం, ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో 32 శాతం వృద్ధి నమోదుకావడం సంస్థ వ్యూహానికి బలమైన ఆధారంగా మారిందిబీ ఈ నేపథ్యంలో "పేపర్ కంటే ఎక్కువ మంచి ఉద్దేశాన్ని చూస్తాం" అనే భావనతో సాగుతున్న 'నీయత్' ప్రచార కార్యక్రమం తాజా దశను ఆవిష్కరిస్తూ, కుటుంబాలు, చిన్న వ్యాపారులు తమ జీవితాల్లో ఎదగాలనే ఆశయాలతో ఎదుర్కొనే వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించే కథలను ప్రజల ముందుకు తెచ్చిందిబీ ఇటీవల జాతీయ స్టాక్ మారకదారులపై లిస్టింగ్ అయిన పీరమల్ ఫైనాన్స్, దేశవ్యాప్తంగా 517 బ్రాంచ్‌ల ద్వారా 428 నగరాలు, 13 వేల పిన్‌కోడ్‌ల పరిధిలో 52 లక్షల మందికి సేవలందిస్తూ, 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.49,000 కోట్లుగా ఉన్న సమగ్ర ఆస్తుల నిర్వహణ విలువను 2026 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం నాటికి రూ.91,477 కోట్లకు పెంచి, మొత్తం వ్యాపారంలో రిటైల్ వాటాను 82 శాతానికి పైగా తీసుకువెళ్లిందని, కస్టమర్ అనుభవం, అండరైటింగ్, వసూళ్ల ప్రక్రియల్లో బలాన్ని పెంచేందుకు కృత్రిమ మేధ ఆధారిత 45కు పైగా మోడళ్లను వినియోగిస్తూ అధికారిక క్రెడిట్ చరిత్ర లేని కస్టమర్లకూ సులభమైన, పారదర్శకమైన రుణ సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని సంస్థ వెల్లడించింది.

# చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఆదరిద్దాం – కళాకారులకు ప్రోత్సాహం అందజేద్దాం

- ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాలో ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు
- మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఆదరించడం ద్వారా కళాకారులకు చేయూతనందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. అందంతో పాటు హుందాతనాన్ని పంచే చేనేత వస్త్రాలు, ఇంటి అందాన్ని రెట్టింపు చేసే సుందరమైన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులకు కాలనీల వాసుల నుంచి మంచి ఆదరణ అందుతుందన్నారు. వనస్థలిపురం గణేష్ టెంపుల్ – రైతు బజార్ రహదారిలోని హుడా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా వినియోగదారులను ఆకట్టుకుంటుంది. కళాకారులు తమ చేతి నైపుణ్యంతో తయారు చేసిన వస్త్రాలు, వస్తువులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అక్బర్ అలీ, గంగాధర్‌లు కోరారు. మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్‌ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలతో పాటు ఇంటికి అందాన్ని ఇచ్చే మరెన్నో రకాల వస్తువులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.

### రేపు శ్రీ కన్వెన్షన్ హాల్‌లో మత్తిమరుల వేంకట వాసుదేవాచార్యుల సంస్మరణ సభ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రముఖ ఆధ్యాత్మిక వేత్త వేదాంత విద్యా విశారదులు, రిటైర్డ్ లెక్చరర్ ఆచార్య మధుసూదన్ ఓఝా ప్రియ శిష్యులు మత్తిరుమల వేంకట వాసుదేవాచార్యుల సంస్మరణ సభ ఈనెల 30వ తేదీన సచివాలయనగర్ కాలనీలోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10–30 గంటలకు నిర్వహిస్తున్నట్లు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సహాయ సహకారంతో జరుగనున్న ఈ సంస్మరణ కార్యక్రమానికి సానుభూతిపరులు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

# జ్యోతిబాపూలేకు తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాల జెఏసి నాయకుల నివాళ్లు
## విద్యాభివృద్ధికి పూలే కృషిని కొనియాడిన రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు బి. అనంతయ్య ఆధ్వర్యంలో కార్మిక నాయకులు అంబర్‌పేట అలీ కేఫ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతి బా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అణగారినవర్గాల అభ్యున్నతి కోసం, అందరకి విద్య అందాలన్న సంకల్పంతో జ్యోతి బా పూలే దంపతుల కృషిని గుర్తు చేశారు. మనిషిని మహోన్నతుడిగా మార్చేది విద్య ఒక్కటేనని నమ్మి అలాంటి విద్య అందరికి అందాలని ఎనలేని కృషి చేసిన మహాత్మ పూలే అందరికి ఆదర్శ ప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్. మహేష్, వై. శ్రీనివాస్, ముద్దాంగుల బాల్‌రాజ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దండగుల రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఏ. జనార్ధన్, ఎస్. రవీందర్ పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISRTRICT AT: RJNR**

O.S. NO 667 of 2025

Between:

Smt. Bsirugumalle Vijaya Laxmi & Another ...Plaintiffs

AND

The Tahsildar Gandipet Mandal & All Concerned ...Defendants

To

All concerned

Please take notice that the Plaintiffs named above have filed the above suit to declare them as legal heirs of Late. Bsirugumalle Yadaiah and the said matter is posted for appearance on 30-12-2025 at 10.30 AM.

If any person/individual has got any sorts of objection or claim, they may appear before the Hon'ble court either in person or through pleader and submit their objections or claims, before the Hon'ble court, if any, on the above mentioned date and time. Otherwise, the matter will be heard and decided in your absence. "By order of the court"

DATED: 28-11-2025

M/s **TEKULA MAHESHWAR RAO**

Advocates

Flat No 102, Alekhya Residency
H.No. 10-4-35/3, Humayun Nagar,
Hyderabad - 500028, Telangana
Ph No. 9246288929
COUNSEL FOR PLAINTIFFS

**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**

O.S. No. 4950 of 2025

Between:-

1. Mrs.Priti Arora,
2. Mrs. Tina Bhalla,
3. Mr. Ritu Arora
4. Mrs Disha Chopra

All are R/o H.No 13-3-595/A/7/2, Durga Nagar, Jiyaguda, Hyderabad. .... Plaintiffs

And

1. Mandal Revenue, Asif Nagar Mandal,Hyderabad.
2. All Concerned ....Defendants

To,

All Concern

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status ofLate Harjinder Singh Arorain O.S.No. 4950of 2025 and the same is posted to 22-12-2025 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)

**GAURAV KWATRA**
**THOMAS JOSEPH LLOYD**

Advocates& Associates
Office at M1 & M2, H.No. 3-6-728, Himayathnagar, Hyderabad
Ph. 9885058221.
COUNSEL FOR PLAINTIFFS

# కేశవ నగర్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పరిశుభ్రమైన వాతావం ఐంతో మాత్రమే ప్రశాంతమైన జీవనం సాధ్యమవు తుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాధులను అధిగమించేందుకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, స్థానిక నేతలు, కార్యకర్తలతో కలిసి కేశవ నగర్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవ నగర్ శ్మశాన వాటికలో డంప్ చేసిన చెత్తను తొలగించి రోడ్డుకు ఆనుకొని ఉన్న మట్టి కుప్పలను జేసీబీల తో లెవలింగ్ చేయించారు. అలాగే చెత్తా చెదారాన్ని శానిటేషన్ వర్కర్ల తో శుభ్రం చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. స్థానికులు అభ్యర్థించిన కొన్ని చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు కార్పొరేటర్ ఆదే శాలు జారీ చేశారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా అపరిశుభ్రమైన వాతావరణం వల్లే జరుగుతుంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. మన ఇళ్లు, మన వీధులు శుభ్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ముందుకు సాగుతుందని సూచించారు. రోడ్లు, నాలాలు, చెత్త నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేలా శానిటేషన్ విభాగం క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను వర్గీకరించి ఇవ్వాలని, ఇండ్ల ముందు వీధుల్లో చెత్త పారబోసే అలవాట్లను పూర్తిగా మానుకోవాలని కార్పొరేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వారంలో ఒకరోజు పరిసరాల శుభ్రత దినంగా పాటించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంఒహెచ్ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు తిరుపతి, ఈశ్వర్, నగేష్, హనుమంతు రాజు, శ్రీను, యాదయ్య, గోవింద్, వెంకటేష్, శ్యామ్, లక్ష్మణ్, నరసింహ, బాబు, కుమార్, విజయ్, యాదయ్య, దేవరాజ్, కరుణాకర్, గణేష్, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది మల్లేష్, కేశవ నగర్ వాసులు, సీనియర్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్‌సి ఈపిఎఫ్ఓ పరీక్షను పకడ్బందిగా నిర్వహించాలి : డి.ఆర్.ఓ. వెంకటాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యు.పి.ఎస్.సి. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పరీక్షను సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి అధికారులను సూచించారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ సరోజినీ నాయుడు వనీతా మహా విద్యాలయంలోని పరీక్ష నిర్వహణపై శంకర్‌జీ హాల్‌లో సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్ష నవంబరు,30వ తేది ఆదివారం ఉదయం 9.30 గంటలనుంచి 11.30 గంటలవరకు జరుగుతు ఒదన్నారు. ఈ పరీక్షకోసం జిల్లాలో 48 ఉప కేంద్రాలను కేటాయించడం జరిగిందని, అందుకుగాను 20,145 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుఅవుతున్నట్లు ఆయన తెలిపారు. ఒక కేంద్రంలో 119 మంది వికలాంగ అభ్యర్థులు హాజరుకానున్నరని,వారికి యుపిఎస్‌సి నిబంధల ప్రకారం స్క్రైబ్ సదుపాయం ,అదనపు పరీక్ష సమయంనుకూడ కల్పించబడుతుందన్నారు. అభ్యర్థుల గుర్తింపు ధృవీకరణకై యుపిఎస్‌సి ఆన్‌లైన్ ఫెషియల్ రికగ్నిషన్ సిస్టంను ప్రవేశపెట్టిందన్నారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందుగా కేంద్రాలకు




చేరుకోవాలని,ఈ ఆడ్మిట్ కార్డులో ఉన్న సూచనలను ఖచ్చితంగా పాటించి, ఈ.ఆడ్మిట్ కార్డు,గుర్తింపు పత్రం, పెన్,పెన్సిల్ ,ఫోటోలు మాత్రమే తీసుకురావాలని ఆయన సూచిం చారు. మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు, పుస్తకాలు,బ్యాగులను పరీక్ష గదిలోనికి అనుమతిలేదన్నారు. శాఖలవారిగా సమీక్షిస్తూ, భద్రత,ట్రాఫిక్, ఫ్రీస్కింగ్‌పై పోలీసు శాఖ,పరీక్ష కేంద్రాల పరిశుభ్రతపై బల్దియా,విద్యుత్ సరఫరాపై విద్యుత్ శాఖ,పరీక్ష కేంద్రాలవైపు నుంచి రవాణపై ఆర్టీసి ,త్రాగునీటి సరఫరాపై జలమండలి ,వైద్యశాఖవారు ఫస్ట్ ఏయిడ్ కిట్స్,ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో యుపిఎస్‌సి నియమించిన స్టేట్ అబ్జర్వర్ రాజీవ్, యుపిఎస్‌సి డైరెక్టర్ పట్నాయక్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు ముకుల్,మయాంక్ భూపేష్,ఏ.సి.పి. యాకుబ్‌రెడ్డితోపాటు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా విద్యార్థులకు నివిక్యాప్ డిజిటల్ రుణాలు

## రూ.45 లక్షల వరకు ఆర్థిక భరోసా




అమీర్ పేట,మేజర్ న్యూస్:ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు నివిక్యాప్ వినూత్నమైన డిజిటల్ రుణాల పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా విద్యార్థులు రూ.45 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం లభిస్తుంది. ఈ విషయమై ?నివిక్యాప్ వ్యవస్థాపకులు కార్తీక్ శ్రీనివాసన్ మాట్లాడుతూ తాము నివిక్యాప్ యాప్‌ను కేవలం రుణాల వేదికగా మాత్రమే కాకుండా, విద్యార్థులు, వారి కుటుంబాలకు ఒక సమగ్రమైన మద్దతు వ్యవస్థగా తీర్చిదిద్దాం అన్నారు. వేగంగా,న్యాయంగా ,కుటుంబ ఆమోదం పొందినది అనేదే తమ నిబద్ధత అని పేర్కొన్నారు. ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు,వీసా ,ప్రయాణ ఖర్చుల తో సహా అన్నింటినీ కవర్ చేసేం దుకు ఈ విద్యా రుణాలను సరళంగా, పారదర్శకంగా అందిస్తున్నామన్నారు.క్రెడిట్ వర్తినెస్ ఆధారంగా ఈ రుణాలు పోటీ వడ్డీ రేట్లతో లభిస్తాయ న్నారు.ఆస్ట్రేలియాకు చెందిన ఫిన్‌టెక్ సంస్థ జిక్కు వ్యవస్థాపకుల మద్దతుతో,భారతీయ మార్కెట్ పరిజ్ఞానం, ఆస్ట్రేలియా క్షేత్రస్థాయి అనుభవాన్ని మిళితం చేసి నివిక్యాప్ పనిచేస్తుందన్నారు.దీనివల్ల తల్లిదండ్రులకు తమ డబ్బు వినియోగంపై పూర్తి పారదర్శకత లభిస్తుందన్నారు.ఆస్ట్రేలియా మాజీ క్రికెట్ కోచ్ జస్టిన్ లాంగర్ నివిక్యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా మద్దతు ఇవ్వడం ప్లాట్‌ఫారమ్ విశ్వసనీయతను పెంచుతుందని వెల్లడించారు.ఆస్ట్రేలియాలో అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, 2024 సంవత్సరం చివరి నాటికి,విదేశీ విద్యార్థి వీసా తీసుకున్న వారి సంఖ్య 6,08,000 దాటిందని చెప్పారు.ప్రస్తుతం ఆస్ట్రేలియాలోని మొత్తం అంతర్జాతీయ విద్యార్థులలో దాదాపు 17 శాతం మంది భారతీయ విద్యార్థులే ఉండటం విశేషంగా వర్ణించారు.ఈ గణాంకాలతో ఆస్ట్రేలియా విద్యారంగంలో భారత్ ఒక కీలక భాగస్వామిగా మారిందన్నారు.ఈ నేపథ్యంలో నివిక్యాప్ అందించే డిజిటల్ రుణాలు భారతీయ విద్యార్థులకు గొప్ప ఉపశమనాన్ని ఇవ్వనున్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# స్పీడ్ బ్రేకర్, నీటి సమస్యలను పరిష్కరిస్తా

## పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ ఓల్డ్ సఫిల్ గూడ లోని మండల పరి షత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు మంద భాస్కర్, షేక్ జాన్ బీతో కలిసి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు పక్కనే స్కూల్ ఉంద ని, ఆర్టీసీ బస్సులు, లారీలు ఇతర వాహనాల రాకపోకలతో రద్దీ అధికంగా ఉందని, స్కూల్ జోన్ కావడంతో ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పా టు చేయాలని కోరారు. పాఠశాలలో నల్లా నీరు సరి పోవడం లేదనిలో ప్రెజర్ తో సరఫ రా జరుగుతుండటంతో నీటి సమస్య తీవ్రం గా ఉందన్నారు. ఈ రెండు ప్రధాన సమస్య లను పరిష్కరించాలని పాఠశాల స్టాఫ్, విద్యార్థులు కోరారు. వెంటనే కాంగ్రెస్ నేత వినోద్ యాదవ్ ఈ సమస్యలను మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరా వు దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఆయన సత్వరమే స్పందించి ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. జలమండలి సైనిక్ పురి జీఎం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు వాటర్ వర్క్స్ లైన్ ఇన్స్పెక్టర్ సంజీవ్, వర్క్ ఇన్స్పె క్టర్ మహేందర్ పాఠశాలను సందర్శించి నీటి సమస్యను పరిశీలించారు. కొత్తపైప్ లైన్ వేసి నీటి సరఫరా అందిస్తామని, అప్పటి వరకూ అవసరమైతే తాత్కాలికంగా ట్యాంకర్ ద్వారా పాఠశాలకు నీటి సరఫరా చేస్తామని చెప్పారు. త్వరలో స్పీడ్ బ్రేకర్ ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ నేత వినోద్ యాదవ్ తెలిపారు.

## పేదల వైద్య సేవలకు సహకారం :ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అనారోగ్యానికి గురైన చిలకలగూడాకు చెందిన షేక్ అలీకి రూ.3.50 లక్షలు, మానికేశ్వరి నగర్ కు చెందిన భాగ్యలక్ష్మికి రూ. రెండు లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నాధి నుంచి నిధుల మంజూరు పత్రాలను శుక్రవారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు మంచి వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారిన ప్రస్తుత రోజుల్లో వివిధ మార్గాల్లో వారిని ఆదుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, సమన్వయకర్త రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# "కాజానా రంగ పురస్కార్ సమారోహం - 2025"



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కాజానా కర్ణాటక రాష్ట్ర, బెంగళూరు వార్షిక "కాజానా రంగ పురస్కార్ - 2025" ను తెలంగాణ రాష్ట్ర నికి చెందిన , ప్రముఖ యువ తెలుగు నాటకరం ప్రముకులు అయిన క్రియేటివ్ థియేటర్ వ్యవస్థాపకులు రచయిత దర్శకులు, నటులు అయిన అజయ్ మంకెనపల్లి కి ప్రదానం చేస్తున్నారు.ఈ అవార్డు ప్రదానోత్సవం "కాజానా కావ్య , నాటకరంగ, సినీ వారికి-2025" ఈ కార్యక్రమాన్ని 2025, డిసెంబర్ 5 నుండి 7 వరకు, జరగనుంది.డా. బేలూరీ రఘునందన్ అవార్డు ప్రధానం చేసే నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు

సూర్య
www.suryaa.com



## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసా గించాలి : ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిం చాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన, అట్టడు గు వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరా వు పూలే చేసిన సేవలు కొనియాడదగిన వ న్నారు. జ్యోతిరావు పూలే ఆలోచనలు సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. శ్రమజీవుల హక్కు లు, బాలికా విద్య, సామాజిక సంస్కరణల కోసం పూలే చేసిన పోరాటం నేటికీ స్ఫూర్తిదా యకమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపు రం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు సయ్యద్ ఖలీల్, బీఆర్ ఎస్ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ మహ్మద్ హబీబుద్దీన్, శరణగిరి, సురేష్, ప్రభాకర్, మైవన్, సోమయ్య, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ క్యాంటిన్లు ప్రారంభం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్...ప్రారంభించారు.కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , ఎమ్మెల్యే ముఠా గోపాల్ , కార్పొరేటర్ రవి చారి, ఇతర ముఖ్య నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో హైదరాబాద్ నగరంలో ఉపాధి కోసం ఇతర పనుల నిమిత్తం వచ్చే వారి సౌకర్యార్థం ఇందిరమ్మ క్యాంటీన్ లలో అల్పాహారం , మధ్యాహ్న సమయంలో భోజనం చేయడానికి ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నాం- అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం , కవాడిగూడ లో ఏర్పాటు చేసామన్నారు.

ఇంకా నగరంలో ఎక్కడెక్కడ ఇందిరమ్మ క్యాంటీన్లు అవసరముంటాయో అక్కడ ప్రభుత్వం గుర్తిస్తుంది స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు కోరిన చోట కూడా ఏర్పాటు చేస్తున్నాం- అని పొన్నం పేర్కొన్నారు.ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ప్రజలకు 5 రూపాయలకే నాణ్యమైన అల్పాహారం ,భోజనం అందించడం జరుగుతుంది..దీని ద్వారా హైదరాబాద్ లో ఉపాధి కల్పన కోసం వచ్చిన వారికి మెట్రో పాలిటన్ నగరంలో మౌలిక సదుపాయాలు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది- అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

## సామాజిక సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమ సమాజ స్థాపన కోసం అణగారిన వర్గాల వారి అభ్యు న్నతికోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జ్యోతి రావు పూలే 135 వ వర్ధంతి పురస్కరించు కుని గౌతంనగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం కార్పొరేటర్ శ్రవణ్ మాట్లా డుతూ మహిళల అభ్యున్నతికి ముఖ్యంగా మహిళల విద్యకోసం జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రమ్మ ఎంతో శ్రమించార ని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ నర్సింహా గౌడ్, లక్ష్మణ్, సోమ శ్రీనివాస్, అమ ర్, వెంకటకృష్ణ, బాలసుబ్రమణ్యం, బలరాం, రాకేష్, అనిల్ పాల్గొన్నారు

## తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా నార్త్ ఈస్ట్ కనెక్ట్ అసోసియేషన్(ఎన్ ఈ సీ ఏ) ప్రారంభం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా నార్త్ స్ట్ కనెక్ట్ అసోసియేషన్ (ఎన్ ఈ సీ ఏ) లాంఛనంగా ప్రారంభమైంది. తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ 2025 ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఈ వేడుక జరిగింది. గురువారం రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడిగా పలు సృజనాత్మక, నిర్మాణాత్మక పనులు నిర్వహించడానికి సహకరిస్తుంది. ఈశాన్య రాష్ట్రాలకు, తెలంగాణప్రభుత్వం, సివిల్ సొసైటీకి మధ్య వారధిలా పనిచేయాలన్న ధ్యేయంతో ముందుకు సాగుతుంది. తెలంగాణలో ఈశాన్య వర్గాల ప్రాధాన్యం గురించి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ "భిన్నత్వంలో ఏకత్వం అనే మన దేశ నినాదాన్ని ఎన్ఈసీఏ ప్రతిబింబిస్తుందని ఆశిస్తున్నాను. సమైక్యతే ధ్యేయంగా, అభివృద్ధి దశగా కృషి చేస్తుంది. పాపారావు బియ్యాల - విశిష్ట ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి. తెలంగాణ ప్రభుత్వానికి మాజీ విధాన సలహాదారునిగా పనిచేశారు. అస్సాం హోం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. డి. గౌతమ్ సావంగ్ - మాజీ ఐపీయస్ ఆఫీసర్ ఆంధ్రప్రదేశ్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా పదవీ విరమణ చేశారు. అస్సాంలో పుట్టిన వ్యక్తి. అరుణాచల ప్రదేశ్‌లో మూలాలున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పెరిగిన అనుబంధం ఉంది. అక్కడి సాంప్రదాయాల మీద, సంస్కృతుల మీద లోతైన అవగాహన ఆయన సొంతం. డా. ఎస్. సహారియా - అస్సాంకి చెందిన వ్యక్తి. పద్మశ్రీ అవార్డు గ్రహీత. మన దేశంలో పేరుగాంచిన ట్రాన్స్ ప్లాంట్ సర్జన్.కిమ్స్ వ్యవస్థాపక డైరక్టర్. ఎన్నో దశాబ్దాలుగా ఈశాన్య రాష్ట్రాల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ముందుంటున్నారు. ఆయన చేస్తున్న సామాజిక సేవ అత్యుత్తమమైనది. ప్రొఫెసర్ అజైలియు న్యూమాయ్ - హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో సోషియాలజీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మణిపూర్ నుంచి వచ్చారు. ఈశాన్య భారతదేశంలో న్యూమాయ్ పేరు తెలియనివారు అరుదు. అక్కడి సమాజం గురించి, సామాజిక వర్గాల గురించి ఆమె చేసిన పరిశోధనలు ప్రఖ్యాతమైనవి. స్టీఫెన్ సేన్ - హైదరాబాద్‌కు చెందిన నిష్ణాతులైన న్యాయవాది. వైవాహిక, కుటుంబ సంబంధాల ద్వారా ఈశాన్య ప్రాంతాలతో సంబంధాలు కలిగిన వ్యక్తి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు, అక్కడ సామాజిక సవాళ్లు, తదితర న్యాయపరమైన అంశాల గురించి లోతైన పట్టున్న న్యాయవాది. డా. కె. రాజేశ్వరరావు - త్రిపుర కేడర్, 1988 బ్యాచ్ కు చెందిన విశిష్ట ఐఏఎస్ అధికారి. ఈశాన్య ప్రాంతంలో అపారమైన పరిపాలనా అనుభవం ఆయన సొంతం. సమాజంలో అణగారిన వర్గాలకు అవకాశాలను సృష్టించడంలో ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకం. శ్రీధర్ ముప్పిడి - అత్యంత నిష్ణాతులైన పారిశ్రామికవేత్త, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించిన నాయకులు. ఈశాన్య ప్రాంతాలతో కుటుంబపరమైన సంబంధాలున్న వ్యక్తి. వృత్తిపరమైన అంశాలతో అనుబంధం కలిగిన నాయకుడు. ఈశాన్య ప్రాంత యువత, సమాజ అభివృద్ధికి తమవంతు మద్దతును చిరకాలంగా అందిస్తున్నారు.

## ఎంపీ రాజేందర్ సహాకారంతో మౌలాలి అభివృద్ధి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహాకారంతో మంజూరైన నిధులతోనే మౌలాలిలో రోడ్లు, డ్రైనేజీ తదితరు అభివృద్ధి పనులు శరవేగం గా పూర్తి అవుతన్నాయని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆమె, మౌలాలి డివిజన్ పరిధి లోని వెంకటేశ్వర నగర్ కాలనీలో పర్యటిం చారు. తమ కాలనీలో రోడ్లు తదితర అభి వృద్ధి పనులు పూర్తి చేసిన సందర్భంగా కాలనీవాసులు, కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులనుద్దేశించి కార్పొరేటర్ మాట్లాడుతూ, మీ కాలనీలో ఏ సమస్యలు ఉన్నా తన.దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని చెప్పారు.మనం నిలబడి ఉన్న ఈ రోడ్డు కూడా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహాకారంతోనే నిధులు శాంక్షన్ అయ్యి పూర్తి అయిందని తెలిపారు. దీనికి కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ, గతంలో 20 సంవత్సరాల క్రితం ఎప్పుడో మున్సిపాలిటీ వ్యవస్థ ఉన్నప్పుడు వేసిన రోడ్లు తప్ప.మళ్ళీ తమ కాలనీ వంక కన్నెత్తి చూసిన నాధుడే లేడని అన్నారు. రోజు వాహనాలు లోపలికి వెళ్ళడానికి, ఇళ్లలో నుంచి బయటికి తీయ డానికి కూడా చాలా ఇబ్బందిగా ఉందని మమ్మల్ని ఓటరుగా గుర్తించడమే కానీ మా కాలనీ అభివృద్ధి గురించి ఇప్పటి.వరకు ఎవ్వరూ ఏమీ చేయలేదని కాలనీవాసులు వాపోయారు. ఈ కార్యక్రమంలో బీజేపీ

మల్కాజిగిరి సీనియర్ నాయకులు వాసు దేవరావు, గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మల్లారెడ్డి, శివగౌడ్, కాలనీ వాసులు ఆంజ నేయులు, శ్రవణ్ , అవినాష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉమెన్ లీడర్ పేరుతో వరల్డ్ ఉమెన్ లీడర్ షిప్ కాంగ్రెస్ అవార్డును అందుకున్న ప్రముఖ వాణిజ్య వేత్త సునిత ఉప్పె

**-తెలంగాణా ఉమెన్ లీడర్ పేరుతో వరల్డ్ ఉమెన్ లీడర్ షిప్ కాంగ్రేసు అవార్డును ఆందుకొన్న హైదరాబాదుకు చెందిన శ్రీ రాఘవేంద్ర కిచెన్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రముఖ వాణిజ్య వేత్త సునిత ఉప్పె**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాదు నగరానికి చెందిన ప్రముఖ వాణిజ్యవేత్త శ్రీమతి సునిత ఉప్పె, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీ రాఘవేంద్ర కిచెన్స్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతిష్టాత్మకమైన తెలంగాణా ఉమెన్ లీడర్ పేరుతో వరల్డ్ ఉమెన్ లీడర్ షిప్ కాంగ్రేసు అవార్డును అందుకొన్నారు. నేడు హైదరాబాదులోని తాజ్ డెక్కన్ హొటల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డా. ఆర్ యల్ భాటియా, వ్యవస్థాపకులు, వరల్డ్ సీఎస్ఆర్ డే, వరల్డ్ ఉమెన్ లీడర్ షిప్ కాంగ్రేసు వారి చేతుల మీదుగా అవార్డును వరల్డ్ ఉమెన్ లీడర్ షిప్ కాంగ్రేసు తీసుకొన్నారు. వరల్డ్ ఉమెన్ లీడర్ షిప్ కాంగ్రేసు వారు పలు రంగాలలో నూతన ఆవిష్కరణలు, మార్పులకు నాయకత్వం వహించిన మహిళలకు ఈ అవార్డును ఏటా అందజేస్తోంది. సునీత ఉప్పె నాయకత్వం వహిస్తున్న శ్రీ రాఘవేంద్ర కిచెన్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు రెండు తెలుగురాష్ట్రాలలో శ్రీ రాఘవేంద్ర హొటల్ అన్న బ్రాండ్ పేరుతో 67 రెస్టారెంట్ లను నిర్వహిస్తున్నారు. హైదరాబాదులో మొట్ట మొదట ప్రారంభించబడిన శ్రీ రాఘవేంద్ర హొటల్ ఇపుడు రెండు తెలుగు రాష్ట్రాలను దాటి కర్నాటక, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ లతో పాటూ ప్రస్థుతం మహారాష్ట్రలోని పుణెలో మొదటి అవుట్ లెట్ ను ప్రారంభించింది. ఇలా సంస్థను స్థాపించిన నాటి నుండి సమర్ధవంతంగా నిర్వహించడమే కాకుండా వాటిని



విస్తరించడంలోనూ శ్రీమతి సునీత ఉప్పె యొక్క కృషికి గుర్తింపుగా ఈ అవార్డునిస్తున్న సంస్థ ప్రకటించింది. ఇలా తెలంగాణా మహిళగా ఈ అవార్డును అందుకోవడం పట్ల సునీత ఉప్పె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇది తనకు మాత్రమే గుర్తింపు కాదని, సంస్థ లోని ప్రతి ఒక్కరు చేస్తున్న కృషికి గుర్తింపని అంటూ ఈ కృషి వెనుక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోమ నందకిషోర్ గుప్త ప్రోత్సాహం కారణమని పేర్కొన్నారు. ఇపుడు సంస్థను తెలుగురాష్ట్రాల ఎల్లలను దాటించి ముందుకు తీసుకొని వెళుతున్నామని వెల్లడిస్తూ ఇలాంటి అవార్డులు మరింత కష్టపడి పని చేయడానికి ప్రోత్సాహకంగా పని చేస్తుందని తెలిపారు.

## బావితరాలకు మార్గదర్శకుడు మహాత్మా జ్యోతిరావు పూలే : తుమట్ల వెంకటేష్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడు మహాత్మ జ్యోతి రావుపూలే అని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాద వ్ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా గౌతంనగ ర్ 141 డివిజన్ లోని గౌతంనగర్ చౌరస్తాలో ని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంక టేష్ యాదవ్ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధ రణకు కృషి చేసిన గొప్ప నాయకుడు మహా త్మ జ్యోతిరావుపూలే అన్నారు. సామాజిక చైతన్యానికి పునాది వేసిన మహానేత అని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వెంకటేష్ యాదవ్ కొనియాడారు. ఈ కార్య క్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్

వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శీనివాస్, సీనియర్ నేత బి.మోహన్ రాజ్, గౌతంనగర్ 141 డివి జన్ ప్రెసిడెంట్ వైనాల ప్రవీణ్ కుమార్, పివి సత్యనారాయణ, హరిశంకర్, పరమేష్, శంకర్, వాటర్ సాయి, విక్కీ, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# వీ-హబ్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

## ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థ ప్రత్యక్ష పరిశీలన



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు శుక్రవారం వీ-హబ్ ను సందర్శించారు. మహిళా వ్యవస్థాపకుల కోసం మనదేశంలో మొట్టమొదటి రాష్ట్ర నేతృత్వంలోని ఇంక్యుబేటర్ అయిన వీ-హబ్ ను పారిశ్రామిక సందర్శనలో భాగంగా, విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించి, పలు విలువైన విషయాలను ఆకలింపు చేసుకున్నారు. గీతంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ), మహిళా సాధికారత విభాగం సంయుక్త సహకారంతో ఈ పర్యటనను నిర్వహించారు. వ్యవస్థపకుల క్లబ్ (ఈ-క్లబ్), మహిళా నాయకుల ఫోరమ్ సహకారంతో ఈనెల 24న బూట్ క్యాంప్ నిర్వహించారు. దానికి కొనసాగింపుగానే ఈ పర్యటన ను ఏర్పాటు చేశారు. వీ-హబ్ యొక్క ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థను విద్యార్థులకు ప్రత్యక్షం గా పరిచయం కల్పించడం ఈ సందర్శన లక్ష్యం. మహిళల నేతృత్వంలోని స్టారప్ట్ లకు మార్గదర్శకత్వం వహించే, ప్రోత్సహించే, సాధికారత కల్పించే కార్యక్రమాలపై విద్యార్థులు విలువైన సమాచారాన్ని పొందారు. వ్యవస్థాపక ఆలోచనలు స్కేలబుల్ వ్యాపార వెంచర్లగా ఎలా అభివృద్ధి చెందుతాయో వారు తెలుసుకున్నారు. అక్కడి వారితో నిర్వహించిన ముఖాముఖిలో, పరిశీలన, ఊహ, సహానుభూతి నుంచి ఆవిష్కరణలు ఎలా ఉద్భవిస్తాయో గీతం విద్యార్థులు పరిశీలించారు. వీ-హబ్ లోని కార్యకలాపాలు వేగవంతమైన ఆలోచన, సమస్య గుర్తింపు, వినియోగదారు-కేంద్రీకృత పరిష్కారాల సృష్టిని ప్రోత్సహించాయి. సహకార బృందాలలో పనిచేస్తూ, విద్యార్థులు త్వరిత నమూనాలను అభివృద్ధి చేయడమే గాక, వాస్తవ-ప్రపంచ సవాళ్ల ద్వారా సృజనాత్మకత ఎలా వృద్ధి చెందుతుందో స్వయంగా పరిశీలించారు. ఈ పిచింగ్ సెషన్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, వారి భావ ప్రకటనా నైపుణ్యాలకు పదును పెట్టడానికి మరింత సహాయ పడింది. వృత్తిపరమైన వాతావరణంలో వ్యవస్థాపకులు ఆలోచనలను ఎలా ప్రభావితం చేస్తారో ఆచరణాత్మకంగా గ్రహించారు. ఈ విద్యార్థి ప్రతినిధి బృందానికి వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్, వెంచర్ కోచ్ లు పార్థసారథి, వినీత్ కుమార్ నాయకత్వం వహించారు. వీ-హబ్ యొక్క ఇంక్యుబేషన్ ప్రక్రియలు, స్టార్టప్ అభివృద్ధికి అందుబాటులో ఉన్న పర్యావరణ వ్యవస్థ ద్వారా విద్యార్థులకు వారు మార్గనిర్దేశం చేశారు. ఇంక్యుబేషన్, మెంటర్ షిప్, నైపుణ్యాభివృద్ధి, మహిళా వ్యవస్థాపకులకు నిధుల లభ్యతలో వీ-హబ్ చూపెడుతున్న చొరవల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. మహిళా సాధికారత సెల్ ప్రతినిధులు డాక్టర్ ఎ.ఫణి శీతల్, డాక్టర్ దుర్గేష్ నందిని ఈ పారిశ్రామిక సందర్శనలో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. మొత్తం మీద, పారిశ్రామిక సందర్శన సుసంపన్నమైన, స్ఫూర్తిదాయకమైన అభ్యాస అనుభవాన్ని అందించింది. ఆవిష్కరణ, జట్టు కృషి, నాయకత్వం, సృజనాత్మకతల సమస్య పరిష్కారాన్ని పెంపొందించింది.

# బహుళ-ఆస్తి కేటాయింపు నిధుల కోసం బలవంతపు కేసు

**మధు లునావత్ రచించినది**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నేటి డైనమిక్ తరచుగా అస్థిర ఆర్థిక దృశ్యంలో, పెట్టుబడిదారులు వృద్ధి మరియు స్థిరత్వాన్ని అందించగల వ్యూహాలను ఎక్కువగా వెతుకుతున్నారు. సాంప్రదాయ పెట్టుబడి మార్గాలు వాటి ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, మరింత స్థితిస్థాపకంగా వైవిధ్యభరితమైన విధానం యొక్క అవసరం ఎప్పుడూ స్పష్టంగా లేదు. సంపద సృష్టికి సమతుల్య క్రమశిక్షణా విధానాన్ని అందించే శక్తివంతమైన పరిష్కారంగా బహుళ-ఆస్తి కేటాయింపు నిధులు ఉద్భవించడం ఇక్కడే. బహుళ-ఆస్తి కేటాయింపు నిధిని బాగా సమతుల్య క్రికెట్ జట్టుగా భావించండి. మీకు త్వరగా పరుగులు సాధించి ఆటను ముందుకు తీసుకెళ్లగల దూకుడు బ్యాట్స్‌మెన్ (ఈక్విటీ), వికెట్లు పడిపోయినప్పుడు ఇన్నింగ్స్‌ను స్థిరీకరించే స్థిరమైన మిడిల్-ఆర్డర్ ఆటగాళ్లు (అప్పు), బహుళ విధాలుగా దోహదపడే ఆల్-రౌండర్లు (బంగారం) అవకాశాలను పట్టుకునే నమ్మకమైన వికెట్ కీపర్ (నగదు) అవసరం. దూకుడు బ్యాట్స్‌మెన్ మాత్రమే ఉన్న జట్టు త్వరగా స్కోర్ చేయవచ్చు కానీ ఒత్తిడిలో కూలిపోవచ్చు. అదేవిధంగా, ఒక పోర్ట్‌ఫోలియోకు సుదీర్ఘ ఆటను గెలవడానికి విభిన్న బలాలు కలిగిన విభిన్న "ఆటగాళ్ళు" అవసరం. ముఖ్య సందేశం: ఛాంపియన్లు కేవలం స్టార్ ఆటగాళ్ల పైనే నిర్మించబడలేదు. గెలిచే జట్టులాగే గెలిచే పోర్ట్‌ఫోలియోకు అన్ని స్థానాల్లో సమతుల్యత అవసరం." చాలా మంది పెట్టుబడిదారులకు ప్రాథమిక సవాలు ఎంపికల కొరత కాదు, బదులుగా సరైన ఆస్తుల మిశ్రమాన్ని ఎంచుకోవడంలో సంక్లిష్టత. ఈక్విటీలు అధిక వృద్ధి సామర్థ్యాన్ని అందిస్తాయి కానీ గణనీయమైన అస్థిరతతో వస్తాయి. రుణ సాధనాలు స్థిరత్వం మరియు సాధారణ ఆదాయాన్ని అందిస్తాయి కానీ పరిమిత మూలధన పెరుగుదలను అందించవచ్చు. బంగారం ఇతర వస్తువులు ద్రవ్యోల్బణం ఆర్థిక అనిశ్చితికి వ్యతిరేకంగా హెడ్జ్‌గా పనిచేస్తాయి, కానీ వాటి పనితీరు చక్రీయంగా ఉంటుంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆదేశించిన విధంగా, ప్రతిదానికీ కనీసం 10% కేటాయింపుతో, కనీసం మూడు ఆస్తి తరగతుల వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెట్టడం ద్వారా బహుళ-ఆస్తి కేటాయింపు నిధి ఈ సంక్లిష్టమైన నిర్ణయాత్మక ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఇది ఫండ్ ఏ ఒక్క ఆస్తి తరగతిపైనా ఎక్కువగా ఆధారపడకుండా, తద్వారా ప్రమాదాన్ని తగ్గించి, మరింత స్థిరమైన పెట్టుబడి ప్రయాణాన్ని అందిస్తుంది.

# రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని తేటతెల్లమయింది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదనే విషయం తేటతెల్లమైందని బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్ , బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల ముఖ్య నేతలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసనకు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహించారు. జీవో నెంబర్ 46 కారణంగా దాదాపు పది జిల్లాలలో, 27 మండలాల్లో ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీలకు దక్కలేదని ఆవేదన చెందారు. ఎన్నికలపై హైకోర్టు స్టే ఇస్తుందని ఆశిస్తే, ఇవ్వకపోవడం దురదృష్టకరంగా అభివర్ణించారు. 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతామని గత రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊదరగొట్టిన విషయం అందరికి తెలిసిందే అన్నారు. అసెంబ్లీలో చట్టం, మంత్రివర్గంలో రెండుసార్లు తీర్మానం, జనాభా లెక్కలు, రాజ్యాంగబద్ధంగా జీవో నెంబర్ 9 జారీ చేసి బీసీలను భ్రమల్లో ఉంచారని తెలిపారు. చివరకు ఇస్తానన్న 42 శాతాన్ని 22 శాతానికి తగ్గిస్తూ జీవో నెంబర్ 46 జారీ చేసి, అమలులో మాత్రం 17 శాతానికి రిజర్వేషన్లను అమలు చేశారని అన్నారు. అసెంబ్లీ తీర్మానం తర్వాత అఖిలపక్షాన్ని ప్రధానిని కలవడానికి ఎందుకు తీసుకువెళ్లలేదని ప్రశ్నించారు. లోక్సభలో ఇండియా కూటమికి 236 మంది ఎంపీలు ఉంటే ఏ ఒక్క రోజైనా బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటును రాహుల్ గాంధీ స్తంభింప చేశాడా అని ఆగ్రహించారు. జిల్లాను యూనిట్ గా తీసుకొని అధికారులు చేసిన తప్పిదం కారణంగా బీసీలకు గతంలో ఎన్నడూ జరగని నష్టం ఈ ఎన్నికల్లో జరుగుతుందని సూచించారు. 42 శాతం ఇవ్వకపోగా ఉన్న 22 శాతం రిజర్వేషన్లకే కాంగ్రెస్ ప్రభుత్వం గండి కొట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సంఘటనతో కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న ప్రేమ ఏ పాటిదో తేటతెల్లమైందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికలను ఇచ్చిన వాగ్దానం మేరకు జరుపుకుంటే బీసీలు బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసనలో బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ రేగ అరుణ్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు రాముల యాదవ్, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జసత్యం, ఐక్యవేదిక అనంతయ్య, విద్యార్థి సంఘం కన్వీనర్ మోడీ రాందేవ్, బీసీ సంఘం అధ్యక్షుడు రాజేందర్, బాణాల అజయ్, లింగయ్య యాదవ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

# నివాళి



మహాత్మా జ్యోతిబా ఫూలే వర్ధంతి సందర్భంగా గాంధీనగర్ డివిజన్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్ గఆధ్వర్యంలో అరుంధతీ నగర్ బస్తీ లోని జ్యోతిబా ఫూలే విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు బిజెపి నాయకులు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, దామోదర్, శ్రీకాంత్ రాజు, పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్,ప్రకాష్ యాదవ్,ఆనంద్ రావు, శ్రీనివాస్ యాదవ్,జ్ఞానేశ్వర్, సాయి, సంధ్యా రాణి,సంయుక్త రాణి,పూర్ణ,అనుష తదితరులు పాల్గొన్నారు.- ముషీరాబాద్ మేజర్ న్యూస్

# ఫూలేకు కుందారం నివాళి!



ముషీరాబాద్ మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిబాపూలే 135 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల సమర్పించిన బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ ఆచారి విశ్వబ్రాహ్మణ సహకార సంఘం అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ చారి చర్లపల్లి మనోజ్ కుమార్ గారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు బే తీ సుభాష్ రెడ్డి అడ్వకేట్లు బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున జ్యోతిబాపూలే కు నివాళులర్పించడం అయినది కుందారం గణేష్ చారి మాట్లాడుతూ సమాజములో 60% ఉన్న బీసీలు వెనుకబడి పోయారు కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన మాట ప్రకారము 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని గణేష్ చారి తెలియజేశారు కేంద్ర ప్రభుత్వము 9 షెడ్యూల్లో పెట్టి 70 కోట్ల మంది బీసీలకు న్యాయం చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న రెండున్నర కోట్ల మందికి సరియైన న్యాయం చేకూర్చాలని గణేష్ చారి వలబోజు నరసింహాచారి రాష్ట్ర కార్యదర్శిపాల్గొన్నారు

# మహాత్మా శ్రీ జ్యోతిరావు పూలే వర్ధంతి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ మహాత్మా శ్రీ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ డివిజన్ లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు నవీన్ యాదవ్, బీసీ జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పి విజయ రెడ్డి. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చట్ట సభలలో మండల్ కమిషన్ సిఫారస్ 52 శాతం ఉండాల్సిందే

- మరణ శాసనంగా మారిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి
- ఓబిసి ప్రజా వ్యతిరేక రాష్ట్ర, దేశ నాయకత్వాలను బహిష్కరించడమే
- మహనీయులకు సమర్పించే నిజమైన నివాళి
- కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఏసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఏసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు ఆద్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135 వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేట్ విద్య నియంత్రణ జెఏసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు మాట్లాడుతూ దేశ చట్ట సభలలో మండల కమీషన్ సిఫారస్ 52 శాతం చట్ట సభలలో ప్రాతినిధ్యం ఉండాల్సిందేనని, బిజెపి రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల తో ఓబిసిలకు మరణ శాసనం రాసిందని దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత దశాబ్ద కాలంగా ఈ దేశ నాయకత్వం ఓబిసి ప్రధానమంత్రి చేతిలో ఉన్న ప్రాతినిధ్యం లేని సమూహాలుగా ఓబిసిలు ఎందుకు కొనసాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం రాజ్యాంగాన్ని చేత పుచ్చుకొని దేశ వ్యాప్త కులగణన కోసం ప్రచారం చేస్తు తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఓబిసిలను గుర్తించి న్యాయస్థానాలలో కొట్టుకు పోయే 42 శాతం జీవో జారీ చేసి ఓబిసిల యెడల రాజ్యాంగ ద్రోహానికి పాల్పడిందని రేపటి నాడు దేశ వ్యాప్త ఓబిసి ప్రజలకు ఏమి ఒరగబెట్టనుందన్నారు. బిఆర్ఎస్ గత పదేండ్ల నుండి మండల్ కమీషన్ సిపారస్ లు పక్కన బెట్టి రాజ్యాంగ వ్యతిరేక ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చిందని అందుకే ఓబిసి దేశ వ్యాప్త ప్రజలారా గత చరిత్ర గుణపాఠం ద్వారా ఇకనైనా ఓబిసి ప్రజా వ్యతిరేక రాష్ట్ర, దేశ నాయకత్వాలను బహిష్కరించడమే మహాత్మా జ్యోతి బా పూలేకు సమర్పించే ఘననివాళి అని చెన్నోజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హై కోర్ట్ సీనియర్ న్యాయవాది యదీశ్వర్, టి.ఎస్.టి. సి.ఎ రాష్ట్ర అధ్యక్షులు ఏ. సంతోష్‌కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి. రమేష్, తెలంగాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సాల్వాచారి, ఐహెచ్ఆర్ఓ అధ్యక్షులు రాణి, రత్మకుమారి, జిహెచ్ఎమ్‌సి పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు పోరాడిన జ్యోతిరావు పూలే : భాగ్యానంద్, అమీనుద్దీన్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే కలలుగన్న ఆర్థిక, సామాజిక, రాజకీయ అంతరాలు లేని సమ సమాజ స్థాపన జరిగినప్పుడే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని తెలం గాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ సీనియర్ నేత మోనార్ భాగ్యానంద్ రావు, గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే 135 వ వర్ధంతి పురస్కరించుకుని మౌలాలి శ్రామి క్ నగర్ లో వారు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం భాగ్యా నంద్, అమీనుద్దీన్ లు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావుపూలే ఆనాడు సమా జంలో వేళ్ళునిన అంటరానితనం, కులవివ క్షత, అస్పృశ్యతపై రాజీలేని పోరాటం చేశా రని తెలిపారు. ముఖ్యంగా నిమ్నవర్గాల అభి వృద్ధి కోసం జ్యోతిరావుపూలే దంపతులు చేసిన కృషిని వారు కొనియాడారు. స్త్రీ విద్య హక్కుకై అనేక ఉద్యమాలు నిర్వహించి, తన భార్య సావిత్రిబాయికి విద్య నేర్పించి అనేక బాలికల పాఠశాలలు స్థాపించి, స్త్రీలకు విద్య నేర్పించిన మహనీయుడు జ్యోతిబా పూలే అన్నారు. వితంతు వివాహాలు చేయాలని, సమాజంలో పురుషులతో పాటు స్త్రీలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పిం చాలని, ఆయన అనేక విధాలుగా పోరాటా లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు నాయకులు జోగు శ్రీనివాస్, మౌలాలి డివిజ న్ ఉపాధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు, మైనా రిటీ సెల్ అధ్యక్షుడు నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

### భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే : మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేషంగా కృషి చేసి, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసి) పరిధి, బాచుపల్లి సాయి నగర్ లో మహాత్మా పూలే విగ్రహానికి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్.ఎం.సి. బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు సాంబశివరెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా పూలే ఆశయాలను, ఆయన చూపిన బాటను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. అప్పుడే ఆయనకు సరైన నివాళులు అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలగం చంద్రయ్య, రామ్ నరసయ్య, ఆంజనేయులు, కురుమూర్తి, నర్సింగ్, నాయకురాలు భారతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో టెక్నోస్పోర్ట్ అతిపెద్ద ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న యాక్టివ్‌వేర్ బ్రాండ్ టెక్నోస్పోర్ట్ హైదరాబాద్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో తన అతిపెద్ద ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ స్టోర్‌ను ప్రారంభించింది. మొదటి అంతస్తులో 4,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ఫ్లాగ్‌షిప్ అవుట్‌లెట్, బ్రాండ్ రిటైల్ ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలిచిందని సంస్థ తెలిపింది. దీనితో దక్షిణ భారతదేశం అంతటా టెక్నోస్పోర్ట్ ఉనికి మరింత బలోపేతం కానుంది. ఈ స్టోర్‌ను ప్రముఖ తెలుగు నటుడు తేజ సజ్జా ఘనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీఈవో పుస్పెన్ మైటీతో పాటు ప్రతినిధులు పాల్గొన్నారు. వినియోగదారులు, ఫిట్‌నెస్ అభిమానుల నుంచి మంచి స్పందన లభించిందని వివరించారు. ఈ ప్రారంభంతో దేశవ్యాప్తంగా టెక్నోస్పోర్ట్ ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్‌ల సంఖ్య 28కు చేరినట్లు తెలిపారు. హైదరాబాద్ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లో భారతీయ వాతావరణం, జీవనశైలి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన పనితీరు ఆధారిత దుస్తుల పూర్తి శ్రేణిని అందుబాటులో ఉంచారు. తేమను త్వరగా శోషించే ఫాబ్రిక్, ఎండ నుంచి రక్షణ, ఉష్ణోగ్రత నియంత్రణ వంటి ఆధునిక సాంకేతికతలతో తయారైన ఉత్పత్తులు వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ స్టోర్‌లో భారతదేశంలో తొలిసారిగా హోలోఫ్లెక్స్ పారదర్శక ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి, వినియోగదారులకు ప్రత్యేకమైన షాపింగ్ అనుభూతిని కల్పిస్తున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, అనంతపురం వంటి నగరాల్లో కొత్త స్టోర్‌లను ప్రారంభించనున్నట్లు టెక్నోస్పోర్ట్ సంస్థ ప్రకటించింది. మెట్రో నగరాలతో పాటు అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లోనూ విస్తరణ కొనసాగించడమే తమ లక్ష్యమని సంస్థ స్పష్టం చేసింది.

# క్లాత్ సంచులను వాడాలి

**పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్, లయన్ అన్నం కోటిరెడ్డి**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:బాలానగర్ టూ జీడిమెట్ల ఫ్రూట్స్ రైతు బజార్ లో ఉన్న ఫ్రూట్స్ మార్కెట్ లో ప్లాస్టిక్ సంచులు నిషేధం చేసి క్లాత్ సంచులు అనే సబ్జెక్ట్ మీద ప్రతి ఒక వ్యక్తి తెలుసుకోవాలని పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అన్నం కోటిరెడ్డి అన్నారు. ముఖ్యం గా యువత ముందు వచ్చి ఇంట్లో ఫ్యామిలీ సభ్యులకు చేప్పే విధంగా తెలియజయటం జరిగింది, కొంత మందికి ఉచితంగా సంచులు ఇవ్వడం జరిగింది ప్లాస్టిక్ మహ్మార్ని పూర్తిగా నిషేధం చేసి ప్రజల ఆరోగ్యన్ని కాపాడవలిసినబాధ్యత ఫ్రూట్స్ అమ్మే ప్రతి ఒక్కరి చేతుల్లో ఉంది అని పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్, లయన్ అన్నం కోటిరెడ్డి అన్నారు.

# పూలేకు బిజెపి నేతల నివాళులు ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని బిజెపి నేతలు హిమాయత్ నగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్స్ సమీపంలో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను బిజెపి నేతలు కొని ఆడారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరం నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిబా పూలేకు కౌలె జగన్నాథం నివాళ్ళు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరిం చుకొని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో మహాసభ నాయకులు ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, ఉపాధ్యక్షులు దాసోజు లక్ష్మణ్, బండ్లగూడ యూత్ అధ్యక్షులు ఎర్రవల్లి రాఘవాచారి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ అధ్యక్షులు విశ్వనాధుల పుష్పగురి పాల్గొన్నారు.

### బాచుపల్లి శివాలయం గుడి వద్ద ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ



నిజాంపేట్ మేజర్ న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి శివాలయం గుడి వద్ద ఆగం పాండు, షాపూర్ నగర్, సంజయ్ గాంధీ నగర్ లో కూన సంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కి శ్రీ అయ్యప్ప స్వాములు భగవద్గీత పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్ , చెన్నారెడ్డి , షాకీర్, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

## రూ.79.58 కోట్ల నాలా విస్తరణ పనులు చేపడుతున్నాం : ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎస్ ఎన్ డి పి ఫేస్%-%2 లో భాగంగా మొత్తం రూ.79.58 కోట్లు విలువైన నాలాల విస్తరణ పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.శుక్రవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గఫూర్ నగర్ నుండి దుర్గం చెరువు వరకు నిర్మిస్తున్న రూ.11.55 కోట్ల %=జజ% బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలానికి ముందే నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.జనార్దన్ హిల్స్, గురునాథం చెరువు, పటేల్ చెరువు, నల్లగండ్ల చెరువు పరిధుల్లో మొత్తం ఐదు ప్రాజెక్టులు తీసుకుని పనిచేస్తున్నారు.నాలా విస్తరణతో లోతట్టు ప్రాంతాల్లో ముంపు సమస్య తగ్గి, ప్రజలకు శాశ్వత ఉపశమనం లభించనుందని ఆయన అన్నారు.పనులు త్వరితగతిన, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని,ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ప్లాన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.నాలా నిర్మాణంలో నీటి ప్రవాహం సాఫీగా ఉండేలా లెవల్స్ నిర్ధారించాలి అన్నారు.వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డిపి అధికారులు డీఈ ధీరజ్ నాయకులు గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,కెవి రావు, హరి కృష్ణ స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కృషి కారణంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది

## దీక్షా దివస్‌ను జయప్రదం చేయాలి -పద్మారావు గౌడ్ పిలుపు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ తన ప్రాణాలను లెక్క చేయకుండా చేపట్టిన దీక్ష రోజును దీక్షా దివస్‌గా నిర్వహించే పద్ధతిని పాటిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ కృషి కారణంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకోగలిగామని తెలిపారు. శనివారం సికింద్రాబాద్ నుంచి తెలంగాణ భవన్‌కు భారీగా కార్యకర్తలు తరలి రావాలని, సీతాఫలమండి నుంచి ఉదయం బయలు దేరాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్పొరేటర్‌లు, నాయకులు కృషి చేయాలి. సమావేశం లో కార్పొరేటర్‌లు సామల హేమ, రాసూరి సునిత, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, సమన్వయకర్త రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివాస్ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

దుండిగల్ మేజర్ న్యూస్ : దీక్షా దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నేడు ఉదయం గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్ష కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా సభా వేదికతో పాటు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల సాక్షిగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి మరీ పోరాడి, తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నాయకుడు కేసీఆర్ ని అన్నారు. వారి పోరాట పటిమను నేటి యువతరానికి తెలియజేసేలా ఈ దీక్ష దివాస్ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రతీ ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఫూలే ఆశయాలను సాధిద్దాం



హయత్ నగర్, మేజర్ న్యూస్: పూలే ఆశయాలను సాధిద్దామని బి.ఆర్.ఎస్ మనసురాబాద్ డివిజన్ యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి సందర్భంగా, పూలే యువజన సంఘం, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఎల్.బి.నగర్ చౌరస్తాలోని పూలే విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన పూలే గారు అణగారిన వర్గాల విద్యా సాధనకు విశేష కృషి అన్నారు. సమసమాజ నిర్మాణానికి మార్గదర్శకుడైన ఆయన జీవితం ప్రతి తరానికి ఆదర్శమని చెప్పారు. ఆయన ఆశయాల సాధనకు పునరంకితం కావడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి పేర్కొన్నారు.

# విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదివి లక్ష్యసాధన దిశగా విద్యా బోధనను కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రైజింగ్ 2047 అభివృద్ధియే లక్ష్యంగా నేటి విద్యార్థులు ముందడుగు వేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఉద్బోధించారు. శుక్రవారం తిరుమలగిరి మండలం ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలల్ల విద్యార్థులు నిర్వహించిన యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో ఇక్షణ మార్కెటింగ్ ప్రతినిధితోకల్సి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులు లక్ష్యంమేరకు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ విద్యా బోధనపట్ల ప్రత్యేక దృష్టి పెట్టి తమ లక్ష్యాన్ని ఏంచుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ప్రతి పౌరుడు ఉజ్వల భవిష్యత్తు వాగ్దానంలో భాగస్వామ్యం పొందే రాష్ట్రాన్ని నిర్మించడం అని అందుకు స్థిరపమైన సంక్షేమం,విద్య, ఆరోగ్యం,మౌళిక సదుపాయాలు క్రమ పద్ధతిలో సాధించడంద్వారా ఈ లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. ఇక్షణ మార్కెటింగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాలోని 16 మండలాల్లోని 183 ప్రభుత్వ పాఠశాలల్లో యూత్ పార్లమెంట్ -2025 కార్యక్రమం నిర్వహణ నేపథ్యంలో బాలుర ఉన్నత పాఠశాల తిరుమలగిరిలో మొదటగా ప్రారంభించారు. విద్యార్థి 2047 అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్ళాలని, తమ తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ఉపాధ్యాయుల సహకారంతో కలలను సాకారం చేసుకోవాలన్నారు. పుస్తకాలు చదవడం కాకుండా ప్రతి విషయాన్ని అనుభవైక వేద్యంగా నేర్చుకోవాలన్నారు. విద్యార్థులను తరచుగా విహార యాత్రలకు తీసుకుని వెళ్ళడంతో వారిలో ఆలోచన శక్తి మరింతగా పెరుగుతుందని,,విహారయాత్రలకుకూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఉపాధ్యాయులను ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ప్రసంగిస్తూ ఇలాంటి కార్యక్రమాలవల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు కలుగుతాయని,ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోడానికి ఇలాంటి కార్యక్రమాలు ఒక వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇక్షణ మార్కెటింగ్ ప్రతినిధులను ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు ఆమె చెప్పారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన యూత్ పార్లమెంట్ నిర్వహించిన తీరును వీక్షించి,విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, తిరుమలగిరి మండల తహసిల్దార్ బిక్షపతి,ఇక్షణ మార్కెటింగ్ ప్రతినిధి అంజనీ గుప్తా,వాచ్.ఎం. భరద్వాజ, ఇన్‌ఛార్జీ హెచ్.ఎం. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.




సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# తెలంగాణ ఈగిల్ ఫోర్స్ -ఎన్.సి.బి. ఢిల్లీ పోలీస్ క్రైమ్‌బ్రాంచ్‌తో కలిసి నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌పై భారీ బహుళ-రాష్ట్ర ఆపరేషన్








సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: భారతదేశంలో నైజీరియన్ డ్రగ్స్ కార్టెల్‌పై భారీ బహుళ-రాష్ట్ర ఆపరేషన్ నిర్వహించింది. ఈగిల్ ఫోర్స్,తెలంగాణ ఎన్.సి.బి.,ఢిల్లీ క్రైమ్ పోలీస్ బ్రాంచ్,నోయిడా పోలీసుల మద్ధతుతో,దేశం అంతటా పనిచేస్తున్న నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌పై భారీ బహుళ రాష్ట్ర ఆపరేషన్ నిర్వహించి,తెలంగాణ యాంటీ నార్కొటిక్ బ్యూరో కొరఢా ఝుళిపించింది. ఢిల్లీలోని 20 ప్రదేశాల్లో సమన్వయంతో దాడులు నిర్వహించి, ఏకంగా 50 మందికిపైగా నైజీరియన్లను అరెస్టు చేశారు. నోయిడా,గ్వాలియర్,విశాఖపట్నంలోని కీలక కార్టెల్ కార్యకర్తలతోపాటు ఈ ఆపరేషన్‌లో బహుళ ఏజెన్సీల అధికారులు పాల్గొన్నారు. నాలుగు ప్రదేశాలనుంచి 5340 ఏక్ససీ మాత్రలు,250 గ్రాముల కొకైన్,109 గ్రాముల హెరాయిన్,250 గ్రాముల మెథాంపెటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.3.5 కోట్ల విలువైందని,ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలు,16 ప్రధాన కార్టెల్ హబ్‌లను గుర్తించడమేగాక భారీ నగదునుకూడ స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్ కార్టెల్‌లో పాల్గొన్న 107 బ్యాంకు ఖాతాలనుకూడా సీజ్ చేశారు. ఈ ఉమ్మడి చర్య ఫలితంగా దేశ వ్యాప్తంగా కార్టెల్ నెట్ వర్క్‌కు పెద్ద అంతరాయం ఏర్పడింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... సైబరాబాద్ నార్కొటిక్స్ పోలీస్ స్టేసన్‌లోన మల్నాడు రెస్టారెంట్ కేసు,మహీంద్రా యూనివర్సిటీ కేసు ధర్యాప్తులోనైజీరియాలో ఉన్న ఒక ప్రధాన కార్టెల్ ఆపరేటర్ నిక్ అనే వ్యక్తికి డ్రగ్ ఆర్డర్లు ఇస్తున్నట్లు టిజిఏఎన్‌బి సమాచారం అందుకుంది. అతను వివిధ నంబర్లను ఉపయోగించి,రెండు విదేశాలనుంచి నిర్వహించాడు. డ్రగ్ పార్శిల్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత,కార్టెల్ తన కమ్యూనికేషన్ మార్గాలను మార్చి వేశారు. ధర్యాప్తు అనంతరం ఈ కార్టెల్ భారతదేశం అంతటా 2000మందికిపైగా వినియోగదారులు,పెడ్లర్లకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. డబ్బు వసూలు చేయడానికి వందలాది మ్యూల్ బ్యాంక్ ఖాతాలను ఉపయోగించారు. ఈ ఖాతాలను అనుసంధానించబడిన ఫోన్ నెంబర్లతోపాటునైజీరియ్ హ్యాండ్లర్లకు అప్పగించారు. చెల్లింపులు చేసిన తర్వాత లాడో సారాయ్, మెహ్రౌలీ, సంత్‌ఘర్,ప్రతాప్ ఎన్‌క్లేవ్,నీలోతి,మునిర్కా,ఇతర ఢిల్లీ కాలనీనుంచి డ్రగ్ పార్శిల్‌లను పంపించి,బూట్లు,దుస్తులు,సౌందర్య సాధనాలు,చెప్పులు,ఇలాంటి దుస్తులను కలిగిఉన్న కొరియర్ ప్యాకెజీల్లో డ్రగ్స్‌ను దాచిపెట్టి,శ్రీమారుతి కొరియర్స్,డి.టి.డి.సి. ఫ్రొఫెషనల్ కొరియర్స్, పిప్రాకెట్, ఇండియా పోస్ట్,ఢిల్లీవేరి,బ్లూ డార్ట్,ట్రాక్ ఆన్ కొరియర్ నెట్ వర్క్‌లను సి.ఏ. విస్తతంగా ఉపయోగించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానని స్థానిక శాసనసభ్యులు కే పీ.వివేకానంద్ స్పష్టం చేశారు. శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు ఎమ్మెల్యేను కలిసిన సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో సైతం ఈ విషయంపై చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. సూరారంలో నిర్మించ తలపెట్టిన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత తనదేనని, ఇప్పటికే కొంత శాతం నిర్మాణం జరిగిందన్నారు. మరో 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు తాను సొంతంగా ఇచ్చి పూర్తి చేస్తానని, అట్టి భవనానికి తన తండ్రి పేరు అయిన కూన మాణిక్యం పాండు జర్నలిస్ట్ భవన్ గా ఇక్కడి జర్నలిస్టులకు అందిస్తానని వివరించారు. స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సైతం మాట్లాడి జర్నలిస్టులకు వైద్య సహాయం అందే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్, టి డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, టి ఎస్ యూ డబ్ల్యు జె నాయకులు గుంటూరు శేఖర్, కసుకుర్తి వెంకట్, టి యు డబ్ల్యు జె నాయకులు రంగు వెంకటేష్ గౌడ్, కొలిపాక వెంకట్, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, శివాజీ, కుంట అనిల్ కుమార్, ఫెడరేషన్ నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ మోడల్ మార్కెట్ స్థలాన్ని కాపాడండి : ఆకుల సతీష్








| SY NO: | EXTENT | MARK |
|---|---|---|
| 87 | AC 1-18 GTS | |
| 88 | AC 1-28 GTS | |

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మోడల్ మార్కెట్ స్థలాన్ని కబ్జాకు గురికాకుండా రక్షించాలని ఆకుల సతీష్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత 2020లో అప్పటి కలెక్టర్ వివిధ అవసరాల కోసం కార్పొరేషన్ కి ప్రభుత్వ స్థలాలు కేటాయించారని, దానిలో భాగంగా నిజాంపేట్ సర్వే నెంబర్ 87,88 నందు 3.06 ఎకరాల ప్రభుత్వ స్థలం ప్రజల అవసరాల కోసం మోడల్ మార్కెట్ కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలం ఆక్రమణలకు గురికాకుండా 2021లో అప్పటి కమిషనర్ స్థలాన్ని స్వాధీనం చేసుకొని, చదును చేయడమే కాకుండా కాంపౌండ్ వాల్ కేర్బయ్ షీట్ తో ఏర్పాటు చేసి హైమాస్ లైట్స్, కొన్ని రూములో నిర్మించడం జరిగిందన్నారు. కానీ 2024 నుంచి ఈ మోడల్ మార్కెట్ స్థలాన్ని కబ్జ చేయడానికి కిర్బీ షెడ్లు పీకి వేసి, కొన్ని నిర్మాణాలు కూడా చేసుకోవడం జరిగిందన్నారు. దాదాపు 5 అక్రమ నిర్మాణాలు మోడల్ మార్కెట్ నందు గత సంవత్సర కాలంగా జరుగుతున్న ప్రస్తుత కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కిర్బీ షీట్లు తీసివేసిన మళ్లీ షీట్లు వేయకపోవడం అలుసుగా తీసుకున్న కబ్జాదారులు ఇటీవలే 90,94 సర్వే నెంబర్ ఆనుకొని కార్పొరేషన్ మోడల్ మార్కెట్ స్థలంలో రెండు ఇండ్ల నిర్మాణకి గత పది రోజులుగా బోర్వెల్ వేసి నిర్మాణ పనులు ప్రారంభించారని, అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ మార్కెట్ కోసం కేటాయించిన స్థలాన్ని సర్వే చేసి, అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అక్రమ అనుమతులను రద్దు చేసి, మార్కెట్ స్థలంపై కోర్ట్ కేసులకు సరైన కౌంటర్ నమోదు చేయాలని కోరారు. ఈ మోడల్ మార్కెట్ స్థలం ఆక్రమణలపై కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుంటే సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# జరిమానాలు విధిస్తున్న మార్పు రాదా

## చెరువు సమీపంలో చెత్త వేసిన వ్యక్తికి 15వేల జరిమానా




జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 28):బహిరంగ ప్రదేశాలు, చెరువు సమీపంలో చెత్త వేయరాదని, చెత్త వేసిన వారికి జరిమానా తప్పదని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ప్రజలను పలుమార్లు హెచ్చరించిన మార్పు రావడంలేదని, ప్రజలలో మార్పు కోసం తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. జల్ పల్లి పురపాలక సంఘం పరిధిలోని బాబాకాంటా సమీపంలో డీసీఎం వాహనం (టీఎస్07యుఎఫ్1819) ద్వారా ఓ వ్యక్తి చెత్తను పారవేయడం గమనించిన మున్సిపల్ సిబ్బంది, వెంటనే అధికారులకు సమాచారం అందించారు. అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, డీసీఎం వాహనం సుజావుద్దీన్ అనే వ్యక్తిదని గుర్తించారు. సంబంధిత వ్యక్తిపై పర్యావరణ చట్టం, మున్సిపల్ శుభ్రత నియమావళి ప్రకారం రూ.15 వేలు జరిమానా విధించి, ఇలాంటి చర్యలకు మరల పాల్పడితే చట్టరీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీని పరిశుభ్రతగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తని పారవేయడంతో పర్యావరణానికి హాని కలగడమేగాక, ప్రజలు అనారోగ్యానికి గురి అవుతారన్నారు. ప్రజలు నివాసముండే ప్రాంతాలు, చెరువుల వద్ద చెత్త వేయడం నేరమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే జరిమానాలతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ మొయినుద్దీన్, ఎన్విరాన్మెంటల్ అధికారి ఎం శ్రీనివాస్, మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 28) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్ ఫేస్ 2 వీకర్ సెక్షన్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ లు శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డ్రైనేజీ పనులకు 12 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా తలారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... సమస్యను సత్వరమే పరిష్కరించినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విద్యానగర్ ఫేస్ 2 కాలనీవాసులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆకలి లేని నగరమే లక్ష్యం.. రూ. 5కే టిఫిన్, భోజనం

● బాగ్ లింగంపల్లి, కవాడిగూడలో ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభం ● పేదలు, కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం: మంత్రి పొన్నం ప్రభాకర్

● ఒక్కో భోజనంపై రూ. 24.83 భరిస్తున్న జీహెచ్ఎంసీ







హైదరాబాద్ మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి): విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌లో మౌలిక వసతుల కల్పన ఎంత ముఖ్యమో, పేదల సంక్షేమం కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. 'ఆకలి బాధలు లేని హైదరాబాద్' లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. శుక్రవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ మరియు కవాడిగూడ ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, జీహెచ్ఎంసీ సహకారంతో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కోసం నగరానికి వచ్చే కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, పేద విద్యార్థులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కేవలం 5 రూపాయలకే నాణ్యమైన టిఫిన్, 5 రూపాయలకే కడుపు నిండా భోజనం అందిస్తుండటం వల్ల ఒక్కో కుటుంబానికి నెలకు సుమారు రూ. 3 వేల వరకు ఆదా అవుతుందని వివరించారు. ప్రజల డిమాండ్ మేరకు నగరంలో మరిన్ని చోట్ల వీటిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

క్యాంటీన్ ప్రారంభం అనంతరం మంత్రి, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు అక్కడికి వచ్చిన సామాన్య ప్రజలతో కలిసి కూర్చుని అల్పాహారం స్వీకరించారు. భోజన నాణ్యత ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. **జీహెచ్ఎంసీ మానవీయ కోణం.. సబ్సిడీ లెక్కలు ఇవే!** పేదలపై ఆర్థిక భారం పడకూడదన్న ఉద్దేశంతో ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ భారాన్ని జీహెచ్ఎంసీ భరిస్తోంది. హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్లు నడుస్తున్నాయి. వాస్తవ ఖర్చు ఒక్కో బ్రేక్ ఫాస్ట్ పై రూ.19 కాగా, భోజనం పై 29.83 పడుతుంది.

జీహెచ్ఎంసీ ఒక్కోబ్రేక్ ఫాస్ట్ పై రూ.14, భోజనంపై రూ.24.83 వెచ్చిస్తుంది.

**సమయ వేళలు:** అల్పాహారం: ఉదయం 7:00 నుండి 9:30 వరకు. **భోజనం:** మధ్యాహ్నం 12:00 నుండి 2:00 వరకు

# పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన

## ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఎంపీ లక్ష్మణ్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దక్షిణాసియా లోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎగ్జిబిషన్ పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కు విశేష స్పందన లభించిందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. ఈ నెల 25 నుండి మూడు రోజులపాటు హైటెక్స్ లో ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎగ్జిబిషన్లో ఆయన మాట్లాడుతూ...ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించమని, వివిధ దేశాల నుండి యాభై వేల పైగా సందర్శకులు వచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పౌల్ట్రీ రంగానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందు కు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రైతులకు 40 ఫీట్ల రోడ్ల అనుమతి నిబంధనను తొలగించాలని, కొత్తగా పౌల్ట్రీ పరిశ్రమను ఏర్పాటు చేసుకునేవారికి విధించిన హెచ్ఎండిఏ నిబంధనను తొలగించి పౌల్ట్రీ రైతులకు ఉపశమనం కల్పించాలి అన్నారు అలా జరిగితే పౌల్ట్రీ పరిశ్రమ మరింత మెరుగుపడుతుందని అన్నారు. మన పక్క రాష్ట్రాలయిన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం లాగా పౌల్ట్రీ రైతులకు విద్యుత్ సబ్సిడీ కల్పిస్తే పౌల్ట్రీ రంగం తెలంగాణలో నెంబర్ వన్ అవుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత ఈ రంగంలో వస్తున్న అత్యధునిక పద్ధతులు అవలంబిస్తే అధిక లాభాలను పొందవచ్చని పౌల్ట్రీ రంగంలో యువత కొత్తగా ప్రవేశించడం ద్వారా దేశంలో పౌల్ట్రీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రపంచంలో గుడ్ల ఉత్పత్తిలో రెండో స్థానంలో చికెన్ ఉత్పత్తి లో నాల్గోవ స్థానంలో ఉండడం దేశానికే గర్వ కారణం అన్నారు. గుడ్డు వినియోగం విషయంలో కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. మాల్ న్యూట్రిషన్ విషయంలో గుడ్డు వినియోగం చాలా అవసరం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పేరుతో అనేక సబ్సిడీ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు పౌల్ట్రీ రంగాన్ని అన్ని విధాల అదుకోవాలని, అప్పుడే ఈ రంగం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## ఉమెన్ సేఫ్ట్ వింగ్ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న నగర అదనపు సి.పి. శ్రీనివాసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పర్యవేక్షణలో ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ రివ్యూ ఉమెన్ సేఫ్ట్ వింగ్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన శుక్రవారం నగర అదనపు పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఉమెన్ సేఫ్ట్ వింగ్‌పై రివ్యూ మీటింగ్ నిర్వహించి,వారికి తగిన దిశా,నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఉమెన్ సేఫ్ట్ వింగ్ డి.సి.పి.డా. లావణ్య ఎన్.జె.పి.,తోపాటు ఏడు మహిళా పోలీస్ స్టేషన్ల,షీ టీమ్స్, భరోసా సెంటర్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, జూవెనైల్, బ్యూరో యూనిట్‌ల ప్రతినిధులు పాల్గొని,తమకు అప్పగించిన బాధ్యతలపై కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు,సమగ్ర వివరాలను వెల్లడించారు.

## టిజిఎస్‌పిడిసిఎల్ సెంట్రల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా టి.ఆర్.చంద్రమోహన్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: టిజిఎస్ పిడిసిఎల్ సెంట్రల్ సర్కిల్ సూప రింటెండింగ్ ఇంజనీర్‌గా టి.ఆర్. చంద్రమోహన్ నాంపల్లి చంద్రవిహార్‌లోని సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా టి.ఆర్. చంద్రమోహన్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో బస్తీ బాట కార్యక్రమాన్ని సమర్ధవంతంగా తమ కిందిస్థాయి అధికార,సిబ్బందితో నిర్వహించి, విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బస్తీబాట కార్యక్రమంతో చిన్నపాటి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు పాటుపడతానని,వినియోగదారులు ఏదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేస్తానన్నారు. విద్యుత్ బిల్లుల వసూళ్ళపైకూడ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తానన్నారు.

## దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి

### కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్




కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ తన ప్రాణాలను లెక్క చేయకుండా చేపట్టిన దీక్ష రోజు (నవంబరు 29, 2009)ను దీక్షా దివస్‌గా నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ నేడు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లో పార్టీ కార్యాలయం అస్మత్ పెట్ అంబేద్కర్ చౌరస్తా తోరణాలతో ముస్తాబయింది. దీక్షా దివాస్ సందర్భంగా కెసిఆర్ బాటలో నడుస్తూ బంగారు తెలంగాణకై ప్రతి ఒకరం కృషి చేద్దామని కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశం మేరకు ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో 119 డివిజన్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు ముఖ్య కార్యకర్తలు అభిమానులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంకు రావలసిందిగా కోరారు.

## సిపిఐ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం, సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ లు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే ద్వారా మహిళకు చదువు చేపించి నిజమైన చదువుల తల్లిగా నిరూపించిన వ్యక్తి పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, రమణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రెనోవా ఆధ్వర్యంలో , మైక్రోవాస్క్యులర్ ఎండోవాస్క్యులర్ హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తొలి ఎడిషన్ అద్భుతమైన విజయాన్ని సాధించిన స్ఫూర్తితో, రెనోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్ , పాన్ రీసెర్చ్ ఫౌండేషన్, ప్రతిష్ఠాత్మకమైన సెరెబ్రోవాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మైక్రోవాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ స్కిల్ ట్రైనింగ్ ఆన్ లైవ్ యానిమల్స్ అండ్ మాడ్యూల్స్' అనే అంశంపై జరుగుతున్న ఈ రెండు రోజుల కార్యక్రమం నవంబర్ 28%-%29 తేదీలలో రాజేంద్రనగర్ లోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ లో జరుగుతోంది. ఈ వర్క్‌షాప్‌కు దేశవ్యాప్తంగా 60 మందికి పైగా న్యూరోసర్జన్ ఫెలోలు, రెసిడెంట్లు హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్యాట్రన్లుగా డా. ఐ. దినకర్ , ప్రముఖ న్యూరోసర్జన్, నిమ్స్ మాజీ డైరెక్టర్, శ్రీధర్ పెద్దిరెడ్డి , ఫౌండర్, సీఈఓ, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొ. జ్ఞాన ప్రకాశ్ ఎం, వైస్-చాన్సలర్ ఛైర్మన్, పీవీఎన్ఆర్టీవీయూ, హైదరాబాద్, డా. కె.వి.ఆర్. శాస్త్రి, సీనియర్ న్యూరోసర్జన్,డా.బి.సి.ఎం. ప్రసాద్, సీనియర్ న్యూరోసర్జన్, ప్రత్యేక అతిథులుగా డా. ఎం. ఉదయ కుమార్ , డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్, పీవీఎన్ఆర్టీవీయూబీ డా.బి.స్వాతి, ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్, పీవీఎన్ఆర్టీవీయూ పాల్గొన్నారు.రెనోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరో లాజికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రెండు రోజుల అడ్వాన్స్‌డ్ హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లో, దేశ వ్యాప్తంగా ఉన్న న్యూరోసర్జన్లు, ఫెలోలు, రెసిడెంట్లు ఒకేచోట చేరి తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకునే సమగ్ర అనుభవాన్ని అందిస్తోంది. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ముఖ్యమైన శిక్షణా మాడ్యూల్స్ వివరాలు: మైక్రోవాస్క్యులర్ స్యూచరింగ్ జంతు కణజాలం, హై-ఫిడిలిటీ మోడల్స్ ఉపయోగించి వెస్సెల్ అనాస్టమోసిస్, లైవ్ యానిమల్ ఆపరేటివ్ ట్రైనింగ్,ఎండోవాస్క్యులార్ సిమ్యులేషన్ సెషన్స్, ఈ సందర్భం గా డా. సయ్యద్ అమీర్ బాషా పస్పాలా, మాట్లాడుతూ, ఈ వర్క్‌షాప్ రెండో ఎడిషన్ ముఖ్య ఉద్దేశ్యం శస్త్రచికిత్సా ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, అలాగే బహుళ విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడమే. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా పాల్గొనే వారిలో న్యూరోవాస్క్యులర్ నైపుణ్యాలు మరింత బలోపేతం అవుతాయని, అదే సమయంలో టీమ్ వర్క్, వృత్తిపరమైన అభివృద్ధిలో గణనీయమైన ఎదుగుదలకు ఈ శిక్షణ తోడ్పడుతుందని మేము విశ్వసిస్తున్నాము. ఈ వర్క్‌షాప్ కేవలం శిక్షణ మాత్రమే కాదు, న్యూరోవాస్క్యులర్ శస్త్రచికిత్స యొక్క భవిష్యత్తును మెరుగుపరచడానికి చేస్తున్న ఒక పెట్టుబడి అన్నారు. ఈ సందర్భంగా డా. టీ.వి. రామకృష్ణమూర్తి , కోర్స్ డైరెక్టర్, క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్, మాట్లాడుతూ%౭%ఇది మా రెండో ఎడిషన్. గత సంవత్సరం వేసిన శిక్షణా పునాదిని ఈసారి మరింతగా బలోపేతం చేయగలిగాం. ఈ వర్క్‌షాప్‌లోని ప్రతి శిక్షణా మాడ్యూల్ ను నిర్మాణాత్మ కంగా, దశలవారీ (స్టెప్-బై-స్టెప్) మార్గదర్శకంతో రూపొందించడం జరిగింది. ఈ శిక్షణలో పాల్గొనే న్యూరోసర్జన్లు, ఫెలోలు రెసిడెంట్లు తమ శస్త్రచికిత్సా నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవడం తో పాటు, చికిత్స లో అవసరమైన కచ్చితత్వాన్ని సాధించేందుకు ఇది సహాయపడుతుంది. అంతేకాకుండా, వాస్తవ న్యూరోవాస్క్యులర్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం సాంకేతిక దక్షతను అభివృద్ధి చేసుకునేందుకు కూడా ఈ శిక్షణ కీలకంగా ఉంటుందని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సైంటిఫిక్ అడ్వైజరీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, ఫ్యాకల్టీ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేకు ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సైనిక్ పురి చౌరస్తా లోని పూలే విగ్రహానికి బహుజన కులాల చైతన్య వేదిక వ్యవస్థాపకులు వగ్గు చంద్రశేఖర్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో బహుజన కులాల నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్, కరణం గోపి, జీడి నవీన్ గౌడ్, పిట్టల భాస్కర్, చుక్క సుధాకర్, సంపత్, భాస్కరచారి, ఈశ్వ ర్, మల్లేష్ వంశరాజ్, ఓయు దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు

# యాంటీబయోటిక్ గ్రోత్ ప్రమోటర్ రీప్లేస్‌మెంట్ టెక్నాలజీ ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో తొలి పురుగుల ఆధారిత యాంటీబయోటిక్ గ్రోత్ ప్రమోటర్ (ఏజీపీ) రీప్లేస్‌మెంట్ టెక్నాలజీని ఎల్మెంటోజ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆవిష్కరించింది. దీనిని భారత ఆహార పశు గ్రాస వ్యవస్థను యాంటీబయోటిక్ రహిత దిశగా మార్చే కీలక మైలురాయిగా చెప్పవచ్చు. పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో ఈనెల 27వ తేదీన ప్రారంభమైంది. ఇది 29వ తేదీ వరకు జరగనుంది. ఈ ఎక్స్‌పోలో దీనిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్మెంటోజ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ జయశంకర్ దాస్ మాట్లాడుతూ భారతదేశం ఆహార స్వయం సమృద్ధిని సాధించిందన్నారు. అయితే, ఇప్పుడు పోషక భద్రత అతిపెద్ద సవాలు అన్నారు. పశుగ్రాసంలో యాంటీబయోటిక్స్‌ను తప్పుగా ఉపయోగించడం ఒక 'నిశ్శబ్ద సంక్షోభం'గా మారిందన్నారు. ఇది ఏఎంఆర్ ను వేగంగా పెంచుతూ ప్రజారోగ్య మూలాధారాలను ప్రమాదంలోకి నెడుతోందన్నారు. యాంటీబయోటిక్ గ్రోత్ ప్రమోటర్ల స్థానంలో శాస్త్రీయంగా అభివృద్ధి చేసిన, భారత్‌లోనే తయారైన ప్రత్యామ్నాయాలను అందించడం మా లక్ష్యమన్నారు. ఇవి జంతువుల పెరుగుదలకే కాకుండా, మానవుల ఆరోగ్యాన్ని కూడా రక్షిస్తాయన్నారు. ఈ ఆవిష్కరణ 'ఇన్ ఇండియా - ఫర్ ఇండియా' పద్ధతిలో రూపుదిద్దుకుందన్నారు. భవిష్యత్తు తరాలకు ప్రతి గుడ్డు, ప్రతి మాంసపు ముక్క సురక్షితంగా ఉండేలా చేయడం మా లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ఎల్మెంటోజ్ రీసెర్చ్ ప్రైవేట్




లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు, సీటీఓ డాక్టర్ పద్మజా మొహంతి మాట్లాడుతూ ఏఎంఆర్ అనేది కేవలం వెటర్నరీ సమస్య కాదన్నారు. ఇది జాతీయ ఆరోగ్య సమస్య అన్నారు. పౌల్ట్రీ రంగం ఫీడ్‌లో రొటీన్‌గా ఉపయోగిస్తున్న యాంటీబయోటిక్స్‌ను పూర్తిగా తొలగించాలన్నారు. ఏఎంపీ ఆధారిత పోషకాహారం, డేటా ఆధారిత మాన్యుఫాక్చరింగ్ ద్వారా భారత ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణమైన సుస్థిర, సురక్షిత ఆహార వ్యవస్థలు నిర్మించడానికి మా ప్రయత్నం ఉంటుందన్నారు.

# జీరో ప్రాసెసింగ్ ఫీజు, ప్రీపేమెంట్ ఛార్జీలు లేకుండా రుణాలు

## కార్పొరేట్ క్రెడిట్ జనరల్ మేనేజర్ ఏ డి . శ్రీనివాస్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: అత్యంత పోటీ పడే వడ్డీ రేట్లతో జీరో ప్రాసెసింగ్ ఫీజు, ప్రీపేమెంట్ ఛార్జీలు లేకుండా రుణాలను అందిస్తున్నట్లుసెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజియన్, కార్పొరేట్ క్రెడిట్ జనరల్ మేనేజర్ ఏ డి . శ్రీనివాస్ తెలిపారు. ఆటోమోటివ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ వంటి వాహన డీలర్లు, అలాగే అండ్‌రోమెడా, స్టార్ గ్రూప్‌ల వంటి డిఎస్ఏ ను ఉద్దేశించి ప్రసంగించారు.అలాగే హరి హర బిల్డర్స్, సన్‌రైజ్ బిల్డర్స్ వంటి ప్రముఖ నిర్మాతలతో వ్యక్తిగతంగా వన్-ఆన్-వన్ మీటింగ్‌లు నిర్వహించారు. కొత్త కస్టమర్లతో కూడా వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరించారు. రిటైల్ ప్రోడక్ట్‌లపై సమగ్రంగా వివరిస్తూ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు.కార్యక్రమంలో భాగంగా కస్టమర్లకు చెక్కులు, సంశన్ లెటర్లు అందజేశారు. రుణ ప్రాసెసింగ్‌లో పూర్తిగా పారదర్శకత పాటిస్తూ, టిఏటీ ని కచ్చితంగా అనుసరిస్తామని కస్టమర్లకు హామీ ఇచ్చారు. హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్‌లో ఎన్ఆర్ఐ హెల్ప్ డెస్క్ ను శ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో డైరెక్టర్ సాసన్ సిద్ధార్థ, హైదరాబాద్ జోన్ ఏంవిఎస్ ప్రసాద్, రీజినల్ హెడ్ డీజీఏం బరన్వాల్ పాల్గొన్నారు.

# మహిళ గుండెలో ఉబ్బిపోయిన ప్రధాన రక్తనాళం

- పనిచేయకుండా పోయిన అయోర్టిక్ వాల్వ్
- తీవ్రమైన ఒత్తిడి, గుండె గదుల వ్యాకోచం,
- ఆరుగంటల శస్త్రచికిత్సతో సరిచేసిన కొండాపూర్ కిమ్స్ వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: శరీరం మొత్తానికి గుండె అత్యంత కీలకమైన అవయవం. కానీ 49 ఏళ్ల మహిళకు గుండెలో తీవ్రమైన సమస్య తలెత్తింది. ఆమె కు గుండె ప్రధాన రక్తనాళం తీవ్రంగా ఉబ్బిపోయింది. ఈ రక్తనాళమే గుండె నుంచి శరీరంలోని ఇతర భాగాలకు రక్తాన్ని సరఫరా చేస్తుంది. దానికితోడు అయోర్టిక్ వాల్వ్ కూడా పనిచేయట్లేదు. ఫలితంగా శరీరంలో ఇతర భాగాలకు వెళ్లాల్సిన రక్తం దానికి బదులు వెనక్కి గుండె లోకి వచ్చేస్తోంది. దీనివల్ల గుండె గదులపై తీవ్రంగా ఒత్తిడి పెరిగిపోయి, గుండె వ్యాకోచించింది. ఆ మహిళ కు ఆరు గంటల పాటు సుదీర్ఘమైన, హైరిస్క్ గుండె శస్త్రచికిత్స చేసి, కిమ్స్ కొండాపూర్ వైద్యులు ఆమెను ప్రాణాపాయం నుంచి కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను లిఆస్పత్రికి చెందిన చీఫ్ కన్సల్టెంట్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ నిసర్గ తెలిపారు.ఈ సమస్యల కారణంగా ఆమెకు విపరీతమైన ఆయాసం వస్తూ, కొద్ది దూరం కూడా నడవలేకపోతున్నారు. తన రోజువారీ పనులు కూడా చేసుకోలేకపోతున్నారు. భర్త లేని ఆమెకు ఇటీవలే చదువు పూర్తయ్యి, ఇంకా ఉద్యోగం రాని కుమారుడు ఉన్నాడు. దాంతో తన నిత్యజీవిత అవసరాలకు కూడా సోదరులపై ఆధారపడాల్సి వస్తోంది. అనారోగ్యం తీవ్రంగా ఉండడంతో ఆమె సోదరులు ఎంతో నమ్మకం తో కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. డాక్టర్ ఆలూరి రవికుమార్ నేతృత్వంలోని నిపుణులైన కార్డియాలజీ బృందం ఆమెకు శస్త్రచికిత్సకు ముందు అవసరమైన గుండెవైద్య పరీక్షలు చేశారు. ఈ కేసు సంక్లిష్టత గురించి ముందే కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్ చేశారు. పూర్తిగా ఉబ్బిపోయిన బృహద్ధమని, పాడైపోయిన అయోర్టిక్ వాల్వ్‌లను తొలగించి, వాటికి బదులు కృత్రిమ అయోర్టా వాల్వు అమర్చడానికి డాక్టర్ నిసర్గ నేతృత్వంలో శస్త్రచికిత్స మొదలైంది. దీన్ని వైద్య పరిభాషలో మోడిఫైడ్ బెంటాల్ ప్రొసీజర్ అంటారు. ఆరు గంటల పాటు సుదీర్ఘంగా ఈ శస్త్రచికిత్స కొనసాగింది. అనుకున్న దానికంటే వేగంగా పేషెంట్ కోల్కోడం విశేషం. ఇలాంటి సమస్యలను త్వరగా గుర్తించి, వీలైనంత వెంటనే వైద్యుల వద్దకు వెళ్ళడం చాలాముఖ్యం. వాపు వచ్చిన బృహద్ధమని ఎప్పుడైనా పగలొచ్చు, అలా జరిగితే వెంటనే రోగి మరణిస్తారు. సరైన సమయానికి మార్చడంతో రోగి ఇప్పుడు ఇక సాధారణ జీవితం గడపొచ్చు. కొత్తగా వస్తున్న కృత్రిమ అవయవాలు, హీమోస్టాటిక్ పద్ధతులు ఇలాంటి సంక్లిష్ట గుండె శస్త్రచికిత్సల నుంచి రోగులు కోలుకునే విధానాన్ని సమూలంగా మార్చాయి. వీటివల్లే రోగులు చాలా త్వరగా కోలుకుని, సాధారణ జీవితంలోకి వెళ్తున్నారని డాక్టర్ నిసర్గ చెప్పారు. శస్త్రచికిత్స చేసిన బృందంలో చీఫ్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ నిసర్గ, కార్డియాక్ సర్జన్ డాక్టర్ వినీత్, కార్డియాక్ ఎనస్థీషియాలజిస్టులు డాక్టర్ దివ్య, డాక్టర్ గోరింత, డాక్టర్ భవాని, సీనియర్ సర్జికల్ అసిస్టెంట్ మనో, సీనియర్ క్లినికల్ పెర్ఫ్యూజనిస్టులు దయాకర్ స్వామి, జగన్ మోహన్, అభిషేక్ ఉన్నారు.

# 'జన చంద్రోదయం' గేయ సంపుటి ఆవిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : కవులకు సమాజానికి మేలు చేయాలని తపన ఉంటుందని శాసన సభ్యుడు కూనంనేని సాంబశివ రావు అన్నారు. స్వార్థం లేని వారు సాహిత్య సృష్టి చేస్తారని చెప్పారు.తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం నిర్వాహణలో గడ్డమీది చంద్ర మోహన్ గౌడ్ రచించిన 'జన చంద్రోదయం' గేయ సంపుటి ఆవిష్కరణ సభ రవీంద్ర భారతి లోని సమావేశం మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంబశివరావు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరణ చేసి మాట్లాడారు. సమాజంలో కవులకు, కళా కారులకు సామాజిక బాధ్యత ఎక్కువ ఉంటుందని స్పష్టం చేశారు. సిపిఐ పూర్వ కార్యదర్శి చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ.. సాహిత్యం సామాజిక హితం కోసమేనని తెలిపారు. పాట చైతన్యం కలిగించే విధంగా ఉంటే ఆలోచన రేకెత్తిస్తుందన్నారు. చంద్ర మోహన్ సమాజాన్ని చైతన్యవంతం చేసే పాటలను రాశారని కొనియాడారు. ప్రముఖ కవి ప్రతాప రెడ్డి మాట్లాడుతూ.. కలాన్ని కత్తిలాగా సామాజిక అసమానత రుగ్మత ల పై ఉపయోగించి చంద్ర మోహన్ పాటలను రాశారని చెప్పారు.ప్రముఖ సినీ గీత రచయితలు సుధాల అశోక్ తేజ, బాబ్జీ మాట్లాడుతూ.. ఏ పాటలైనా రాయడం అంత సులభం కాదని ముఖ్యంగా సినిమా పాటలు రాయడం అంటే అంత తేలిక కాదన్నారు . అభ్యుదయ పాటలను రాసిన చంద్రమోహన్ గౌడ్ ను అభినందించారు. అరసం కార్యదర్శి కెవిఎల్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కవి సూర్య ప్రకాష్ సంపుటిలోని పాటలను సంక్షిప్తంగా సమీక్షించారు. రాపోలు సుదర్శన్ సభా నిర్వహణ చేశారు.